RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 220 వెల - రూ 5:00
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

మంగళవారం 13, డిసెంబర్ 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

### గిరిజన రిజర్వేషన్లు
## ఇప్పట్లో అసాధ్యం

- సుప్రీంలో కేసు తేలాల్సి ఉందన్న కేంద్రం

**న్యూఢిల్లీ,డిసెంబర్12(ప్రజామంటలు):** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ తెలంగాణ గిరిజనులను మరోసారి మోసం చేసింది. తెలంగాణలో గిరిజన రిజర్వేషన్ల పెంపు ఇప్పుడు కుదరదు అని కేంద్రం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టులో కేసులు పరిష్కారం అయిన తర్వాతే గిరిజన రిజర్వేషన్ల పెంపుపై 2లో



### ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడితే...
# మతతత్వం రెచ్చగొట్టినట్టా?

### సంఘవిద్రోహ శక్తులకు జగిత్యాల అడ్డాగా మారింది
### గల్ఫ్ బాడితులకై ఏరాటుచేస్తానన్న 500 కోట్ల నిధి ఏది?
### ప్రజా సంగ్రామ యాత్రలో బండి సంజయ్

**జగిత్యాల డిసెంబర్ 12(ప్రజా మంటలు):** కెసిఆర్ ఢిల్లీ పోయి రాజశ్యామల యాగం చేస్తాడట. ఢిల్లీలో పూజలు చేస్తున్న సంద ర్భంగా... నువ్వు ఎన్ని హామీలు ఇచ్చావో ముందు ప్రజలకు చెప్పు. అప్పుడే రాజశ్యామల యాగం కు సార్ధకత ఉంటుంది. ఒక మోడీని అడ్డుకునే దమ్ములేక, గుంటనక్కలు అన్నీ కలిసి వస్తున్నాయి. నరేంద్రమోదీ సింగిల్‌గా... సింహాలా వస్తారు.తెలంగాణలో బిజెపికి ఒకసారి అవకాశం ఇవ్వండి అభివఅద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తాం. పి ఎఫ్ ఐ అనే ఒక దుర్మార్గపు సంస్థకు, నిషేధిత సంస్థకు ఫండింగ్ చేస్తున్నది కేసీఆర్ పార్టీ నే, ఢిల్లీ నుంచి ఎన్. ఐ ఏ. వచ్చి, ఇక్కడ వాళ్ళను అరెస్ట్ చేసే వరకు, ఇక్కడి ఇంటెలిజెన్స్ కు తెలీదా తెలీదా లేక కావాలనే వారిని పెంచి పోషిస్తున్నారా






అని బండి సంజయ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వ వైపలియాలను ప్రశ్నిస్తే, మతతత్వం అని ఆరోపిస్తారు. ప్రజా సంగ్రామ యాత్రల 15 వ రోజు యాత్రలో జగిత్యాల దగ్గర ప్రజలనుద్దేశించి ప్రసంగించిన బిజెపి రాష్ట్ర ఆధ్యక్షులు బండి సంజయ్, హిందువులు హిందువు అని చెప్పు కుంటే... మతతత్వవాదులుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని. తెలంగాణలో ఎప్పుడైనా ఎన్నికలు రావచ్చు.నని కార్యకర్తలు సిద్దంగా ఉండాలని కోరారు.

గల్ఫ్ కార్మికుల ఇబ్బందులను మాటల్లో వర్ణించలేను. ఇప్పటికీ విదేశాల్లో వేల మంది వలస కార్మికులు జైళ్లలో మగ్గుతున్నారు. గల్ఫ్ బాధితులను ఆదుకునేందుకు 500 కోట్ల రూపాయలతో సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తానన్న కేసీఆర్. ఏర్పాటు చేశాడా? నేటికీ గల్ఫ్ కార్మికులు బిచ్చమెత్తుకునే పరిస్థితి వచ్చిందియని బండి సంజయ్ అన్నారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే...ఉచిత విద్య, ఉచిత వైద్యం, నిలువ నీడలేని వాళ్లకు ఇండ్లను కట్టించి ఇస్తామని హామీ ఇచ్చాం. ఈ ఎనిమిదేళ్లలో పంట నష్టపోయిన ఏ ఒక్క రైతు కుటుంబాన్నీ కేసీఆర్ ఆదుకోలేదు. బీజేపీ వస్తే... 'ఫసల్ బీమా యోజన' పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి, రైతులను ఆదుకుంటాం

ఇనా, కేసీఆర్ ఢిల్లీకి పోయిండు. ఇక అటే పోతాడు' తెలంగాణ రాష్ట్ర సమితి' పేరు నుంచి 'తెలంగాణ' పదాన్ని తీసి పడేసిండు.తెలంగాణ రాష్ట్ర సమితి పేరు మీద ఓట్లు వేసి, గెలిపించిన ప్రజలను, తెలంగాణ సమాజాన్ని కేసీఆర్ మోసం చేసిండు. బీఆర్ఎస్ అంటే లండన్‌లో మిగతా... 2లో

### రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న 3 లక్షల 15 వేల
## ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

**హైదరాబాద్ డిసెంబర్ (ప్రజా మంటలు):** సౌత్ సెంట్రల్ రైల్వే (ఎస్.సీ.ఆర్) పరిధిలో 17,134 ఉద్యోగాల ఖాళీలు ఉన్నాయని, దేశం మొత్తంలో 3 లక్షల 5 వేల 523 ఉద్యవడాలు ఒక్క రైల్వేలోనో ఖాళీలు ఉన్నట్లు రైల్వే మంత్రి పార్లమెంట్‌లో ప్రకటించారంటే, మోడి రాబహుత్వం ఇంకా మిగతా శాఖలలో ఈని ఉద్యోగాలను యువతకు అందకుండా చేసుందో ఆలోచించాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ యువతను వరారు.



రైల్వే శాఖలోని ఉద్యోగాల భర్తీ కోసం రాష్ట్రం నుంచి ఎన్నికైన నలుగురు బీజేపీ ఎంపీలు ఎందుకు పట్టించుకోవడం లేదని, రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న 3 లక్షల 15 వేల 823, వివిధ కేటగిరీల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని మిగతా... 2లో



## కొనసాగుతున్న రాహుల్ యాత్ర

- కుమార్తెతో కలసి యాత్రలో ప్రియాంక

**జయపుర,డిసెంబర్12(ప్రజామంటలు):** రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర దిగ్విజయంగా కొనసాగుతోంది. రాజస్థాన్ లో కొనసాగుతున్న రాహుల్ భారత్ జోడో యాత్రకు ప్రియాంక గాంధీ మద్దతు తెలిపారు. ఆమె భర్త రాబర్ట్ వాద్రా, వారి కుమార్తె మిరయా వాద్రాలో కలిసి ఆమె జోడో యాత్రలో పాల్గొన్నారు. జోడో యాత్రకు ఘన స్వాగతం పలికి.. రాహుల్ గాంధీతో కలిసి నడిచారు. ప్రజలు, అభిమానులకు అభివాదం తెలిపారు. అంతకుముందు.. మహిళా సశక్తికరణ్ దివస్ సందర్భంగా రాహుల్ గాంధీ మహిళలతో కలిసి భారత్ జోడో యాత్రను కొనసాగించారు. రాజస్థాన్‌లోని సవాయ్ మాధోపూర్ జిల్లా పీపుల్వాడలో మహిళలతో కలిసి ఆయన నడిచారు. యాత్రలో మహిళా మద్దతుదారులు సాంప్రదాయ రాజస్థానీ దుస్తులు ధరించి, రాహుల్ గాంధీ సుదీర్ఘ జీవితానికి అంకితమైన జానపద పాటలను పాడారు. ఝులావర్, కోట, బుండి, సవాయి మాధోపూర్, దౌసా, అల్వార్ జిల్లాల మీదుగా రాహుల్ జోడో యాత్ర సాగనుంది. డిసెంబర్ 21న హర్యానాలో మిగతా... 2లో



## దేశంలో అరాచకాలు సృష్టిస్తున్న బీజేపీ

- కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దాడులే
- తెలంగాణ ఆడపిల్లల కళ్లలోంచి ..నిప్పులు రాల్తాయి
- మీడియా సరైన పాత్ర పోషించడం లేదు
- దేశాన్ని జాగృతం చేయాల్సి ఉంది
- జాగృతి ఇక చురుకైన పాత్రపోషించాలి
- జాగృతి సమావేశంలో కవిత ఆవేశపూరిత ప్రసంగం

**హైదరాబాద్,డిసెంబర్12(ప్రజామంటలు):** బీజేపీ, కేంద్ర ప్రభుత్వ తీరుపైనా, మీడియాపైనా ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా సరైన పాత్ర పోషించడం లేదన్నారు. దేశంలో బిజెపి అరాచకంగా మారింది. ఎమ్మెల్సీ కవిత అధ్యక్షతన తెలంగాణ జాగృతి సమావేశం జరిగింది. ఇందులో భాగంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో వ్యక్తులను, వ్యవస్థలను కేంద్ర ప్రభుత్వం దెబ్బతీస్తోందని ఘాటు వ్యాఖ్యలు చేశారు కవిత. బీజేపీయేతర రాష్ట్రాలను కూల్చేయడం అప్రజాస్వామికమన్నారు. విపక్షాలు అనుకుంటే మిగతా... 2లో

### రూపాయి పతనంపై
## లోక్‌సభలో రేవంత్ ప్రశ్నలు

### భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్న నిర్మల
### రేవంత్ కుల ప్రస్తావనపై స్పీకర్ మందలింపు

**న్యూఢిల్లీ,డిసెంబర్12(ప్రజామంటలు):** కాంగ్రెస్ ఎంపీ రేవంత్ రెడ్డి పార్లమెంటులో అడిగిన ఓ ప్రశ్నకు ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఘాటుగా సమాధానం చెప్పారు. అమెరికా డాలర్‌తో పోల్చితే మన దేశ కరెన్సీ రూపాయి విలువ రోజురోజుకూ తగ్గిపోతున్న విషయాన్ని ప్రభుత్వం గమనించిందా? అని ఆయన నిలదీశారు. దీనికి నిర్మల సోమవారం బదులిస్తూ, దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతూ ఉంటే పార్లమెంటులో కొందరికి అసూయగా ఉందని ఆరోపించారు. భారతదేశం అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని, ఇది ప్రతిపక్షాలకు సమస్యగా



మారిందని నిర్మల సీతారామన్ వాపోయారు. భారత దేశ అభివృద్ధి పట్ల ప్రతి ఒక్కరూ గర్వపడాలన్నారు. అయితే కొందరు మాత్రం దీనిని ఓ పరిహాసంగా, జోక్‌గా తీసుకుంటున్నారన్నారు. రేవంత్ రెడ్డి అడిగిన ప్రశ్న ఏమిటంటే, 'భారత దేశ కరెన్సీ రూపాయి విలువ రోజు రోజుకూ క్షీణిస్తోంది. ఒక డాలర్‌కు రూ.83 స్థాయికి పతనమైంది. ఇంత క్షీణత నమోదు కావడం ఇదే మొదటిసారి. దీనిని ప్రభుత్వం గమనించిందా? ఈ పతనాన్ని నిలువరించడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలేమిటి? ప్రభుత్వం వద్ద ఓ కార్యాచరణ ప్రణాళిక ఉందా? అని అన్నారు. 2013లో అప్పటి ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వంపై అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి, నేటి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన విమర్శలను రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. నేడు రూపాయి ఐసీయూలో ఉంది. తమిళులు ఈ వ్యక్తిని ఢిల్లీకి ఎందుకు పంపించారో నాకు అర్థం కావడం లేదు' అని మోదీ 2013 అక్టోబరులో ట్వీట్ చేశారని రేవంత్ రెడ్డి చెప్పారు. అప్పటి కేంద్ర ఆర్థిక మంత్రి పి చిదంబరాన్ని ఆయన పరోక్షంగా ప్రస్తావించారని తెలిపారు. రూపాయిని మిగతా... 2లో

### ఎనిమిదేళ్లుగా కెసిర్ మోసం: రేవంత్ ట్వీట్

**హైదరాబాద్,డిసెంబర్12(ప్రజామంటలు):** సీఎం కేసీఆర్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ట్విట్టర్ వేదికగా విమర్శలు గుప్పించారు. అరచేతిలో వైకుంఠం చూపించడంలో కేసీఆర్ ఆరితేరిపోయారని ధ్వజమెత్తారు. ఎనిమిదేళ్లుగా ఇదే జరుగుతోందన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేస్తూ ముఖ్యమంత్రిపై మండిపడ్డారు. ఒక వాసాల మర్రేమిటి...! మొత్తం తెలంగాణ.. కేసీఆర్ మాయ మాటలతో మోసపోయింది. ఎనిమిదేళ్లుగా కేసీఆర్ మాటలు వినీ వినీ ప్రజలు విసిగిపోయారు. కల్వకుంట్ల కుటుంబానికి కర్రుకాల్చి వాతపెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అంటూ రేవంత్‌రెడ్డి దుయ్యబట్టారు. ఇవన్నీ ప్రజలు చూస్తూ ఊరుకోరని అన్నారు.


### కేసీఆర్ వైద్యవిద్యపై
## ప్రత్యేక దృష్టి

- 33 జిల్లాలో 33 మెడికల్ కాలేజీలు
- సిద్దిపేట పిజి మెడికల్ విద్యార్థుల ఇంట్రడక్షన్‌లో మంత్రి హరిష్ రావు

**సిద్దిపేట,డిసెంబర్12 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ వైద్యవిద్యపై ప్రత్యేక దృష్టి సారించారని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. 33 జిల్లాల్లో 33 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే పలు జిల్లాల్లో మెడికల్ కాలేజీలు ప్రారంభమయ్యాయని హరీశ్‌రావు తెలిపారు. సిద్దిపేట మెడికల్ కళాశాలలో మొదటి పీజీ బ్యాచ్ (2022-23)స్టూడెంట్స్ ఇంట్రడక్షన్ ప్రోగ్రాంలో మంత్రి హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. సిద్దిపేట మెడికల్ కాలేజ్ వన్ మిగతా... 2లో



### ప్రజానాడి




మిగతా.. 2లో

## గుజరాత్ సిఎంగా భూపేంద్ర పటేల్ ప్రమాణం

### హాజరైన ప్రధాని మోడీ, అమిత్ షా,మంత్రులు
### హిమాచల్‌లో సిఎంగా సుఖ్వీందర సింగ్
### 16మందితో మంత్రివర్గం..
### 8మందికి క్యాబినెట్ ర్యాంకు

**గాంధీనగర్,డిసెంబర్12(ప్రజామంటలు):** గుజరాత్ సీఎంగా రెండోసారి భూపేంద్ర పటేల్ ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ , భూపేంద్ర పటేల్ తో ప్రమాణం చేయించారు. వీరితో పాటు 16 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాని మోడీ, అమిత్ షా ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, కర్ణాటక సీఎం బసవరాజు బొమ్మై, మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, త్రిపుర రాష్ట్రాల సీఎంలు, స్మృతి ఇరాని, పలువురు బీజేపీ నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ నెల 1, 5 తేదీల్లో జరిగిన గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ భారీ విజయం సాధించింది. 182 స్థానాల్లో పోటీ చేసి 156 సీట్లలో విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ



17, ఆప్ 5 స్థానాలు గెలుచుకుంది. దీంతో భూపేంద్ర పటేల్ ఇవాళ రాష్ట్ర 18వ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇదిలావుంటే నాలుగు సార్లు కాంగ్రెస్ ఎమ్మెల్యే , ఓ బస్ డ్రైవర్ కుమారుడు సుఖ్వీందర్ సింగ్ సుఖు (58) హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. గత అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించిన ముఖేష్ అగ్నిహోత్రి (60) ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.. సిమ్లాలోని రిడ్జ్ మైదానంలో మిగతా... 2లో

### ప్రత్యేక విమానంలో
## ఢిల్లీకి సిఎం కెసిఆర్

- ప్రత్యేక విమానంలో బేగంపేట నుంచి ఢిల్లీకి
- రేపు బిఆర్ఎస్ కార్యాలయ ప్రారంభం

**హైదరాబాద్,డిసెంబర్12(ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీకి బయల్దేరారు. బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో కేసీఆర్ బయల్దేరి వెళ్లారు. ఈ నెల 14వ తేదీన ఢిల్లీలోని సర్దార్‌పటేల్ మార్గ్‌లో బీఆర్ఎస్(భారత రాష్ట్ర సమితి) పార్టీ కేంద్ర కార్యాల యాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు.

నేపథ్యంలో పార్టీ నూతన కార్యాలయం ప్రారంభానికి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. సీఎం కేసీఆర్ ఢిల్లీలో మంగళ, బుధవారాల్లో రాజశ్యామల యాగం నిర్వహించనున్నట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎంపీ సంతోష్‌కుమార్ ఆది, సోమవారాల్లో ప్రముఖ వాస్తు శిల్పి సుద్దాల సుధాకర్ తేజతో కలిసి ఆయా



ఏర్పాట్లను పరిశీలించారు. వాస్తుకు అనుగుణంగా కార్యాలయాన్ని తీర్చిదిద్దుతున్నారు. సుధాకర్ తేజ సూచనల ప్రకారం పార్టీ కార్యాలయ భవనంలో మార్పులు, చేర్పులు, మరమ్మతు పనులు నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ కార్యాలయ మిగతా... 2లో

# గుజరాత్ సిఎంగా భూపేంద్ర పటేల్ ప్రమాణం

**మొదటి పేజీ తరువాయి..**
అట్టహాసంగా జరిగిన ఒక కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాధ్ అర్లేకర్ వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. మంత్రివర్గంలో 12 మంది ఉండవచ్చునని భావిస్తున్నా, వీరిద్దరూ మినహా ఎవరూ ప్రమాణ స్వీకారం చేయలేదు. అంతకుముందు మాజీ ముఖ్యమంత్రి వీరభద్రసింగ్ చిత్రపటానికి పార్టీ నేతలు పూలమాల వేసి, నివాళులర్పించారు. ప్రమాణ స్వీకారోత్సవానికి ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ ముఖ్యమంత్రులు భూపేష్ బాఘేల్, అశోక్ గెహ్లాట్, కేంద్ర మాజీ మంత్రి ఆనంద్ శర్మ, హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, హిమాచల్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి రాజీవ్ శుక్లా, రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ ప్రతిభా సింగ్, సచిన్ పైలట్, సుఖు కుటుంబసభ్యులు, ఆయన తల్లి, భార్య, కుమార్తెలు హాజరయ్యారు. ఇటీవల జరిగిన ఎని?కల్లో 68 సీట్లును అసెంబ్లీలో కాంగ్రెస్ 40 సీట్లు గెలుచుకున్న సంగతి తెలిసిందే.పాత పెన్షన్ స్కీమ్ (ఒపిఎస్)సహా పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన పది హామీలను అమలు చేస్తామని హిమాచల్ ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు హామీ ఇచ్చారు. ప్రమాణ స్వీకారం అనంతరం భారీగా తరలివచ్చిన ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. పారదర్శకమైన, నిజాయితీ గల ప్రభుత్వాన్ని అందిస్తామన్నారు. తొలి మంత్రివర్గ సమావేశంలోనే పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. కొత్త వ్యవస్థను, కొత్త ఆలోచనలను అమలులోకి తీసుకొచ్చేందుకు కష్టపడి పని చేస్తామని చెప్పారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన సుఖు సాధారణ కుటుంబం నుంచి ఎదిగారు. సుఖ్వీందర్ సింగ్ తండ్రి రోడ్డు రవాణా సంస్థలో డ్రైవర్‌గా పని చేశారు. సుఖు ఒకప్పుడు పాలు విక్రయించారు. సిమ్లాలోని హిమాచల్‌ప్రదేశ్ యూనివర్సిటీలో చదువుతూ సామాజిక కార్యకర్తగా ఎదిగారు. 1980ల్లో కాంగ్రెస్ విద్యార్థి విభాగం నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా స్టేట్ చీఫ్ బాధ్యతలు చేపట్టారు. పూర్తి స్థాయి రాజకీయాల్లోకి వచ్చాక 2000లో స్టేట్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడయ్యారు. 2003లో తొలిసారి మొదలు.. నాదౌన్ అసెంబ్లీ స్థానం నుంచి ఇప్పటివరకు నాలుగుసార్లు గెలుపొందారు. 2019లో ప్రతిభాసింగ్ బాధ్యతలు చేపట్టే వరకు పిసిసి చీఫ్‌గా పనిచేశారు. పార్టీతో నాలుగు దశాబ్దాల అనుబంధం ఉంది. 58 ఏళ్ల సుఖుకు రాహుల్ గాంధీకి సన్నిహితుడిగా పేరుంది. ఇటీవలి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రచార కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించి.. పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. బిజెపికి చెందిన ప్రేమ్ కుమార్ ధుమాల్ తర్వాత.. హమీర్‌పూర్ జిల్లా నుంచి ఆయన రెండో ముఖ్యమంత్రి కానున్నారు. మాజీ ముఖ్యమంత్రి వీరభద్రసింగ్ సతీమణి, పిసిసి చీఫ్ ప్రతిభా సింగ్‌ను పక్కనపెట్టి సుఖును కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేయడం గమనార్హం.

# రూపాయి పతనంపై లోక్‌సభలో రేవంత్ ప్రశ్నలు

**మొదటి పేజీ తరువాయి..**
ఐసీయూ నుంచి తిరిగి ఇంటికి తీసుకురావడానికి ప్రభుత్వం వద్ద కార్యాచరణ ప్రణాళిక ఏదైనా ఉందా? అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు నిర్మల సీతారామన్ సమాధానం చెప్తూ, ప్రతి కరెన్సీతోనూ భారతీయ రూపాయి బలంగా ఉందని చెప్పారు. రిజర్వు బ్యాంకు విదేశీ మారక ద్రవ్యాన్ని వినియోగించిందని, డాలర్-రూపాయి హెచ్చుతగ్గులు మితిమీరకుండా చూసేందుకు మార్కెట్లో జోక్యం చేసుకోవాలని చెప్పారు. భారతీయ కరెన్సీ రూపాయి సోమవారం ప్రారంభంలో అమెరికా డాలర్‌తో పోల్చితే 35 పైసలు తగ్గి, రూ.82.63 స్థాయికి దిగజారింది.
తెలంగాణ నుంచి వచ్చిన సభ్యులకు హిందీ సరిగా రాదు (కమ్ జోర్ హై), నాకు కూడా సరిగా హిందీ రాదు (మేరా హిందీ భీ కమ్ జోర్ హై); సరిగా లేని హిందీ ప్రశ్నకి, సరిగా రాని హిందీలోనే జవాబు చెబుతాను అని నిర్మల అన్నారు. దాన్ని కులం కోణంలోకి మళ్లించి, తాను శూద్రుడ్నని స్వచ్ఛమైన హిందీ మాట్లాడేది బ్రాహ్మణవాదులేననీ రేవంత్ అన్నారు. కాంగ్రెస్ ఎంపీ రేవంత్ రెడ్డి మాటలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ను కదిలించాయి. సభలో ఇతరుల కుల, మతాలను ప్రస్తావించవద్దని సభ్యులందరినీ హెచ్చరించే విధంగా ప్రేరేపించాయి. ప్రజలు కుల, మతాల ప్రాతిపదికపై లోక్‌సభ సభ్యులను ఎన్నుకోవడం లేదని గుర్తు చేసేలా చేశాయి. రూపాయిని ఐసీయూ నుంచి తిరిగి ఇంటికి తీసుకురావడానికి ప్రభుత్వం వద్ద కార్యాచరణ ప్రణాళిక ఏదైనా ఉందా? అని రేవంత్ ప్రశ్నించారు.

# దేశంలో అరాచకాలు సృష్టిస్తున్న బీజేపీ

మొదటి పేజీ తరువాయి..
చాలు వాళ్లపై ఎటాక్ చేస్తున్నారు.. లేనిపోని లీకులిచ్చి వ్యక్తిత్వహననానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ వైఫల్యాల్ని ఎత్తి చూపుతున్న వారిని టార్గెట్ చేస్తున్నారని విమర్శించారు. దీనిపై యువతలో చైతన్యం రావాలన్నారు. సిస్టంను మనం కాపాడితే ఆ సిస్టం మనల్ని కాపాడుతుందని కవిత అన్నారు. దేశవ్యాప్తంగా సీబీఐ దాడులు జరుగుతున్నా యని.. ఈ దాడులకు భయపడేది లేదని కవిత అన్నారు. ఏజెన్సీలతో సమయం వృధా తప్ప ఉపయోగం లేదన్నారు. ఆడపిల్లలను బాధపెడితే కన్నీళ్లు వస్తాయి కావొచ్చు కానీ తెలంగాణ ఆడబిడ్డల కళ్ళలో నుంచి కన్నీళ్లు కాదు నిప్పులు వస్తాయని అన్నారు. 'వి డోంట్ కేర్.. వెనక్కి తగ్గేది' లేదన్న కవిత అన్నారు.
సమస్య ఉన్నప్పుడు మాట్లాడే చైతన్యం తెలంగాణలో ఉందన్నారు. ఇక ఇదే చైతన్యం దేశంలో తీసుకు రావాల్సిన బాధ్యత ఇప్పుడుందన్నారు. ఇందుకోసం దేశవ్యాప్తంగా కవులను, కళాకారులను, రచయితలను ఏకం చేద్దామని కవిత పిలుపునిచ్చారు. నేడు జాగృతి గొంతు తక్కువే కానీ భావజాల వ్యాప్తి జరిగాక అందరికి తెలుస్తుందన్నారు. ఒక్క పిలుపుతో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో జాగృతిశాఖ ఏర్పాటు చేసే శక్తి జాగృతికి ఉందన్నారు. నాపై మాత్రమే ఏజెన్సీల దాడులు జరగడం లేదని.. జమ్మూ నుంచి కశ్మీర్ వరకు కేంద్ర ప్రభుత్వం దాడులు జరుపుతోందన్నారు. మనపై జరిగిన దాడికి ట్రిపుల్ పనులు మనం చేయాలని కార్యకర్తలకు సూచించారు. వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు.. ముందుకు వెళ్లాలి. తెలంగాణ ఉద్యమం తరహాలో కొత్త ఉద్యమాన్ని ప్రారంభిద్దామని తెలంగాణ జాగృతి కార్యకర్తలకు కవిత పిలుపునిచ్చారు.
తెలంగాణ జాగృతి సంస్థ ఆధ్వర్యంలో ముషీరాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత పాల్గొని ప్రసంగించారు.
ముందుకు వెళ్లాలి. ప్రజల శక్తి, వారి ప్రేమ ఏంటో



తెలిసిన వాళ్లం మనం. ప్రజలను ఒక శక్తిగా మలిచినటు వంటి వాళ్లం. ప్రతి చోట మన కార్యక్రమాలను అమలు చేయాలి. రెస్ట్ తీసుకునేది లేదు.. రిలాక్స్ అయ్యేది లేదు.. భారతదేశం ఒక మంచి దేశంగా ఉన్నటువంటి దేశం అనేక ఇండెక్సుల్లో కిందకు పడిపోయింది. ఇటువంటి దుస్థితిని ఈ ప్రభుత్వం తీసుకొచ్చింది. ఎన్నికలకు ఇంకా ఏడాదిన్నర సమయం ఉంది. ఈ లోపు మన సత్తా చూపిద్దాం అని కవిత పేర్కొన్నారు. మన భాష, పండుగల మీద జరుగుతున్న వివక్షను ఉద్యమంలో భాగంగా ప్రజలకు వివరించాం. ఆనాడు బతుకమ్మ ఎత్తుకోవాలంటే సిగ్గుపడేవారు. ఇప్పుడు బతుకమ్మ పండుగ అంటే సంతోషంగా జరుపుకుంటున్నారు. అనేక మంది యువకులు, కళాకారులు పాల్గొంటున్నారు. స్కూల్ పాఠ్యాంశాల్లో బతుకమ్మ చేరింది. సంస్కృతి, సంప్రదాయాలకు చోటు లభించింది. రాష్ట్రం సాధించిన తర్వాత మన ఆకాంక్షలు నెరవేర్చుకున్నాం అని కవిత తెలిపారు.
ఇవాళ మళ్లీ ఒక సందర్భం వచ్చింది. యువతీయువకులు ఈ దేశం గురించి ఆలోచించాలి అని కవిత సూచించారు. తెలంగాణ కోసం గొంతెత్తాం. మన హక్కు అడిగాం. మన దేశంలో ఇవాళ ఎలాంటి పరిస్థితి ఉందనే విషయాన్ని తెలుసుకోవాలి. మన హక్కులను కోల్పోతున్నామన్న విషయం తెలియకుండా ఉన్నాం. మేధావులు మాట్లాడటం బంద్ చేసిండ్రు. కవులు గళమెత్తడం మానేసిండ్రు. రచయితలు పుస్తకాలు రాయడం మానేసిండ్రు. అందరూ నిరాశ నిస్పృహల్లో ఉన్నారు. రచయితలు తమకు వచ్చిన అవార్డులను కేంద్రానికి విసిరికొట్టారు అని కవిత గుర్తు చేశారు. ఇవాళ తెలంగాణ జాగృతి నుంచి ప్రతి రాష్ట్రానికి వెళ్లి దేశ వ్యాప్తంగా అనేక అంశాల పట్ల జాగృతం చేయాలి. ఆ అవసరం కనబడుతుంది అని కవిత పేర్కొన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నోబోబడిన సర్కార్లను బీజేపీ ప్రభుత్వం కూల్చేస్తుంటే, పెద్ద పెద్ద పత్రికలు ప్రజలను తప్పుదోవ పట్టించే వార్తా కథనాలు రాస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని కేంద్రం అపహాస్యం చేస్తోంది.
తెలంగాణలో చేసిందే దేశంలో చేయాలి. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడినప్పుడే.. ఆ సిస్టమ్ మనల్ని కాపాడుకుంటుందన్నారు. కేంద్రం తప్పులను దేశ ప్రజలకు వివరించి చెప్పాల్సిన అవసరం ఉంది. బీజేపీ తప్పులను ఎత్తి చూపితే దాడులు చేస్తున్నారు. మీడియాను అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాలపై దాడులు చేస్తున్నారు. ప్రజలకు నష్టం కలిగించే విధంగా కేంద్రం వ్యవహరిస్తోందని కవిత మండిపడ్డారు. ప్రజా సమూహాన్ని చైతన్య పరచాలంటే భావజాల వ్యాప్తి అవసరం అని కవిత అన్నారు. సమీకరించు, బోధించు, పోరాడు అని అంబేద్కర్ చెప్పారు. ఇదే సిద్ధాంతాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమం సందర్భంలో అనేకసార్లు చెప్పారు. ఇవాళ ఆలోచించాల్సిన సమయం, సందర్భం వచ్చింది. దేశ వ్యాప్తంగా జరుగుతున్న అన్యాయాలను ఎదురించాలి. దేశ వ్యాప్తంగా అనేక రంగాల్లో నష్టపోతున్నాం. దళిత విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు బంద్ చేశారు. మన చైతన్యాన్ని దేశ వ్యాప్తంగా రగిలించాలి. ఆ శక్తి, సత్తా తెలంగాణ జాగృతికి ఉంది. దేశ వ్యాప్తంగా మన కార్యాచరణను అమలు చేయాలి. దేశ వ్యాప్తంగా ప్రతి రాష్ట్రంలో ఉన్నటువంటి కవులను, కళాకారులను, రచయితలను, విద్యార్థులను, మహిళలను ఏకం చేస్తాం,
రైతులు, కార్మికులతో మాట్లాడుతాం. అన్ని గ్రామాల్లో చర్చలు పెడుతాం. అలాంటి చారిత్రాత్మకం అవసరం ఉంది. తెలంగాణ జాగృతి ఒక ప్రబలమైన శక్తిగా ఉంది. ప్రతి గ్రామంలో కార్యకర్తలు, నాయకులు ఉన్నారు. 18 దేశాల్లో మన కమిటీలు పని చేస్తున్నాయి. ఒక్క పిలుపు ఇస్తే ప్రతి రాష్ట్రంలో మన శాఖ ఏర్పడే శక్తి ఉందని కవిత అన్నారు.

# గిరిజన రిజర్వేషన్లు ఇప్పట్లో అసాధ్యం

**మొదటి పేజీ తరువాయి..**
నిర్ణయం తీసుకుంటామని కేంద్రం చెప్పింది. ఈ విషయాన్ని కేంద్రం లోక్‌సభలో తెలిపింది. లోక్‌సభలో టీఆర్ఎస్ ఎంపీ రంజిత్ రెడ్డి అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా సమాధానం ఇచ్చారు. తెలంగాణలో గిరిజన రిజర్వేషన్ల పెంపు బిల్లు కేంద్ర ప్రభుత్వానికి అందినట్లు మంత్రి అర్జున్ ముండా చెప్పారు. గిరిజన రిజర్వేషన్లను 10 శాతం వరకు పెంచాలని కోరూతూ తెలంగాణా ప్రభుత్వం ఆమోదించిన బిల్లు కేంద్ర హోం శాఖకు చేరిందన్నారు. రిజర్వేషన్లకు సంబంధించిన కేసులు ప్రస్తుతం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని కేంద్రం తెలిపింది. అత్యున్నత న్యాయస్థానంలో కేసులు పరిష్కారం తరువాత దీనిపై ముందకు వెళ్లాలని నిర్ణయించినట్లు కేంద్ర హోం శాఖ తెలిపిందని అర్జున్ ముండా పేర్కొన్నారు. గిరిజన రిజర్వేషన్లను పెంచుతూ ఇటీవల నోటిఫికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన సంగతి తెలిసిందే.

# ప్రత్యేక విమానంలో ఢిల్లీకి సిఎం కెసిఆర్

**మొదటి పేజీ తరువాయి..**
ప్రారంభోత్సవానికి వివిధ రాష్ట్రాల నుంచి బీఆర్ఎస్ ప్రతినిధులు హాజరు కానున్నారు. వారితో సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా భేటీ అయ్యే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఇప్పటికే వివిధ రాష్ట్రాలకు చెందిన పలువురు నేతలు ప్రారం భోత్సవానికి హాజరవుతామని పార్టీ కార్యాలయానికి సమాచారం అందిస్తున్నారు. తెలంగాణ నుంచి పెద్ద ఎత్తున చట్ట సభల ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు,థానిక సంస్థల ప్రజాప్రతినిధులు సైతం ఢిల్లీకి వెళ్లడానికి సిద్ధమవుతున్నారు. ఢిల్లీలో ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం దేశంలోని పలు రాష్ట్రాల్లో కూడా కార్యాలయాలను ఏర్పాటు చేయనున్నట్టు పార్టీ నాయకుల ద్వారా తెలిసింది. పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఢిల్లీ వీధుల్లో పెద్ద ఎత్తున హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు వెలిశాయి. కేసీఆర్ ఫర్ ఇండియా, దేశ్ క నేత.. కిసాన్ కీ భరోసా, అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అనే నినాదాలతో హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

# కొనసాగుతున్న రాహుల్ యాత్ర

**మొదటి పేజీ తరువాయి..**
ప్రవేశించనుంది. సెప్టెంబర్ 7న తమిళనాడులోని కన్యాకుమారిలో మొదలైన



రాహుల్ యాత్ర.. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌ల మీదుగా తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలను కవర్ చేసింది. ఇక 2023 ఫిబ్రవరి నెలతో జమ్మూకాశ్మీర్ చేరుకున్న తర్వాత రాహుల్ జోడో యాత్ర ముగియనుంది.

# కేసీఆర్ వైద్యవిద్యపై ప్రత్యేక దృష్టి

మొదటి పేజీ తరువాయి..
ఆఫ్ ది యంగ్ మెడికల్ కాలేజ్ అని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో సిద్దిపేట ఆదర్శంగా నిలుస్తున్న మాదిరిగానే వైద్య విద్యలో కూడా జాతీయస్థాయిలో రోల్ మోడల్ గా నిలపాలన్నారు. కాలేజీలో ర్యాగింగ్ చేయకుండా జూనియర్లతో స్నేహపూర్వకంగా మెలగాలి. వారు వైద్య విద్యలో విజయవంతంగా రాణించేలా సలహాలు ఇవ్వాలని హరీశ్‌రావు సూచించారు. ఉస్మానియా లాంటి కాలేజీలకే సంవత్సరానికి మూడు లేదా నాలుగు పీజీ సీట్లు వస్తాయి. కానీ మొదటి సంవత్సరంలోనే సిద్దిపేట మెడికల్ కాలేజీకి రికార్డ్ స్థాయిలో 57 పీజీ సీట్లు సాధించామని గుర్తు చేశారు. పీజీ మెడికల్ సీట్ల సాధనలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ల కృషి చాలా ఉందని ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్రం సాధించక ముందు తెలంగాణ ప్రాంతంలో 2,950 అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ సీట్లు ఉండగా, తెలంగాణ సాధించిన ఈ ఏడేండ్ల కాలంలో 6,715 సీట్లకు పెంచుకున్నామని తెలిపారు. ఇది 127 శాతం పెరుగుదల అని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు 1180 పీజీ సీట్లు ఉండగా ఇప్పుడు ఆ సంఖ్య 2501కి చేరిందన్నారు. రాష్ట్రం ఏర్పాడే నాటికీ 5 మెడికల్ కాలేజీలు ఉండగా ఈ ఒక్క సంవత్సరమే 12 మెడికల్ కాలేజీలను ప్రారంభించుకున్నామని తెలిపారు. ప్రస్తుతం 17 ఏర్పాటు చేసుకున్నాము. ఈ సంవత్సరం 12 మెడికల్ కాలేజీలను ప్రారంభించుకున్నాము. వచ్చే సంవత్సరం మరో 9 కాలేజీలను ప్రారంభిస్తాము. 33 జిల్లాల్లో 33 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో మల్టీ స్పెషాలిటీ కోర్సుల సీట్ల సంఖ్యను పెంచుతామని హరీశ్‌రావు హామీ ఇచ్చారు. మెడికల్ కాలేజీలలో ప్రాక్టికల్స్ కోసం డెడ్ బాడీల కొరత ఉంది. గుర్తుతెలియని వ్యక్తుల డెడ్ బాడీలను మెడికల్ కాలేజీలలో ఉపయోగించరాదని చట్టంలో చెప్తున్నందున దాని పరిష్కారానికి వివిధ శాఖల అధికారులతో సంప్రదిస్తున్నామని తెలిపారు. సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో మొదటి పీజీ బ్యాచ్ మీది కాబట్టి చరిత్రలో నిలిచేలా అందరూ డిస్టింక్షన్ సాధించి రాబోవు తరాల విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని హరీశ్‌రావు సూచించారు.

# కాలేజీ బస్సును ఢీకొన్న లారీ

**బస్సు బోల్తాతో 15మందికి గాయాలు - చికిత్స కోసం ఆస్పత్రికి తరలింపు**

**నల్లగొండ,డిసెంబర్12(ప్రజామంటలు):** నల్లగొండ జిల్లా నకిరేకల్ శివారులో పెను ప్రమాదం తప్పింది. నర్సింగ్ విద్యార్థినులతో వెళ్తున్న కాలేజీ బస్సును వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన బస్సు బోల్తాపడింది.
ఈ ప్రమాదంలో 15 మంది విద్యార్థినులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు క్షతగాత్రులను నకిరేకల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడినుంచి సూర్యపేటకు తీసుకెళ్లారు. ప్రమాదం జరిగినప్పుడు బస్సులో 30 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. కాగా, విద్యార్థులంతా సూర్యాపేటలోని అపర్ణ నర్సింగ్ కాలేజీకి చెందినవారిగా తెలుస్తున్నది. ఈ ప్రమాద ఘటనపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు స్పందిచారు. ప్రమాద ఘటనపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. 15 మంది విద్యార్థులకు గాయాలయ్యాయని, ఎవరికి ప్రాణాపాయం లేదని వైద్యాధికారులు మంత్రికి తెలిపారు. దీంతో గాయపడినవారికి మెరుగైన వైద్యం అందించాలని సూర్యాపేట ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్‌ను మంత్రి హరీశ్ రావు ఆదేశించారు.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వీడాలి

**భీమవరం,డిసెంబర్12(ప్రజామంటలు):** ధాన్యం కొనుగోళ్లు లేక రైతులు ఇబ్బంది పడుతున్నా పట్టించుకోవడం లేదని బిజెపి మండిపడింది. ఆర్బికెల ద్వారా ధాన్యం కొంటామని చెప్పినా ఎందుకు కొనడం లేదని బిజెపి అధ్యక్షుడు సోమువీర్రాజు మండిపడ్డారు. రైతాంగ సమస్యలపై భీమవరం కలెక్టరేట్ వద్ద బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ మిల్లర్లే ఇవాళ రాష్ట్రంలో ధాన్యాన్ని కొనుగోలు చేసే పరిస్థితి ఏర్పడింద న్నారు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, సకాలంలో కొనుగోలు చేయాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇవ్వవలసిన ట్రాన్స్‌పోర్టు డబ్బులను మిల్లర్లు, సివిల్ సప్లై అధికారులు కలసి పంచుకుంటున్నారని విమర్శించారు. అధికార పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలకు లంచాలు ఇచ్చి కొనసాగిస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా రూ. 4వేల కోట్లు రైతులకు బకాయిలు ఉంచారని ఆరోపించారు. సివిల్ సప్లై చైర్మన్‌గా ఒక మిల్లర్ని, ఎమ్మెల్యే తండ్రిని వేశారని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మిల్లర్ల ప్రభుత్వమని సోము వీర్రాజు విమర్శించారు. చైర్మన్‌ని వెంటనే సస్పెండ్ చేయాలని, బాధ్యతల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. రైతుల పాస్ పుస్తకాలపై సీఎం ఫోటో ఎందుకని ప్రశ్నించారు. రైతు భరోసా కేంద్రాలను రైతు దోపిడీ కేంద్రాలుగా మార్చారన్నారు. రాష్ట్రంలో రైతుల కష్టాలు తీరేవరకు, బీజేపీ కిసాన్ మోర్చా ఉద్యమం చేస్తుందని సోము వీర్రాజు స్పష్టం చేశారు.

# కాంగ్రెస్‌లో కొత్త కమిటీల కల్లోలం

**ఎగ్జిక్యూటివ్ కమిటీ కూర్పుపై నేతల్లో ఆసంతృప్తి**

**కొండాసురేఖ బాటలో బెల్లయ్య నాయక్**

**రేంవత్‌ను కలసి రాజీనామా లేఖ ఇచ్చిన సురేఖ**

**హైదరాబాద్,డిసెంబర్12(ప్రజామంటలు):** కాంగ్రెస్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన కమిటీలు కల్లోలం సృష్టిస్తున్నాయి. పీసీసీ కొత్త కమిటీలపై వివాదం రోజురోజుకు ముదురుతున్నది.పీసీసీ కొత్త కమిటీలపై వివాదాలు మరింత ముదురుతున్నాయి. కొత్త కమిటీలోలో పదవి దక్కకపోవడంతో మాజీ మంత్రి కొండా సురేఖ తన పదవి రాజీనామా చేయగా.. తాజాగా సోమవారం బెల్లయ్య నాయక్.. పీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి పదవికి రాజీనామా చేశారు. తనకు కొత్త కమిటీల్లో చోటు ఇవ్వలేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.జాతీయ ఆదివాసీ కాంగ్రెస్ సెల్ వైస్ ఛైర్మన్ గా ఉన్న తనకు పొలిటికల్ ఎఫైర్స్ కమిటీలో ఎందుకు స్థానం ఇవ్వరని బెల్లయ్య నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐసీసీ సెక్రెటరీ స్థాయి పోస్ట్ లో ఉన్న తనకు పీసీసీ కమిటీలో లేదంటే ఎగ్జిక్యూటివ్ కమిటీలో చోటు ఎందుకు ఇవ్వరని బెల్లయ్య నాయక్ ప్రశ్నిస్తున్నారు. ఎస్టీ సామాజిక వర్గం నేతలపై కాంగ్రెస్ పార్టీలో చిన్న చూపు ఉందని ఆరోపించారు. అంకితభావంతో పార్టీకి సేవచేస్తున్నవారిని కాదని కొత్తగా చేరిన వారికి, జూనియర్లకు ప్రధాన కమిటీల్లో చోటు కల్పించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అసంతృప్త నేతలు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు. ఇందులో భాగంగా పార్టీ సీనియర్ నేత కొండా సురేఖ కొత్తకమిటీలపై అసంతృప్తి వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆమె బాటలోనే పీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి బెల్లయ్యనాయక్ పయనించారు. తన పదవికి రాజీనామా చేశారు. తనకు కొత్త కమిటీల్లో చోటుకల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు.



ఇప్పటికే కొండా సురేఖ తనకు స్థానం కల్పించిన ఎగ్జిక్యూటివ్ కమిటీకి రాజీనామా చేశారు. ఎంతో రాజకీయ అనుభవం గల తనకు పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీలో చోటు కల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పొలిటికల్ అఫైర్స్ కమిటీలో కాకుండా ఎగ్జిక్యూటివ్ కమిటీలో తనకు స్థానం కల్పించడమేంటని ప్రశ్నించారు. ఇది తనను అవమానించడమేనన్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీలో తనకు స్థానం అవసరం లేదని, అందుకే రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో కాంగ్రెస్ సీనియర్ లీడర్ కొండా సురేఖ భేటీ అయ్యారు. పీసీసీ ఎగ్జిక్యూటివ్ కమిటీకి రాజీనామా చేసేందుకు ఉద్దేశించిన లేఖను రేవంత్ కు అందజేశారు. పీసీసీ కమిటీపై అసంతృప్తితోనే రాజీనామా చేస్తున్నట్లు రేవంత్ కు సురేఖ వివరించారు. పొలిటికల్ అ÷ర్స్ కమిటీలో తన పేరు లేకపోవడం బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన లాంటి సీనియర్ నాయకురాలికి పార్టీలో తగిన ప్రాధాన్యత లేదని తెలిపారు. వరంగల్ జిల్లా నుంచి ఒక్క లీడర్ పేరు కూడా కమిటీలో లేదన్నారు. ఈ విషయాన్ని ఏఐసీసీ చీఫ్ ఖర్గే దృష్టికి తీసుకెళ్లి పార్టీలో మంచి గుర్తింపు వచ్చేలా చేస్తానని..తొందరపడొద్దు అంటూ సురేఖకు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడితే... మతతత్వం రెచ్చగొట్టినట్టా?

(మొదటి పేజీ తరువాయి)
ఒక జిన్(మందు) పేరుతెలంగాణ తల్లికి ద్రోహం చేసిండు.దొంగ దందాలు చేయడానికి... తెలంగాణ తల్లిని, తెలంగాణ సమాజాన్ని మోసం చేస్తుండు. పార్లమెంటులో తెలంగాణ బిల్లుకు నా చిన్నమ్మ 'సుష్మా స్వరాజ్' సపోర్ట్ చేయకపోతే... నేడు తెలంగాణ వచ్చేదేనా? తెలంగాణ అభివఅద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోడీ వేలకోట్ల రూపాయల నిధులు ఇస్తుంటే.... కేసీఆర్ సహకరించడం లేదు. తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్న మూర్ఖుడు కేసీఆం ఇచ్చేటోడు మోదీ... పంచటోడు మనోడు కాదు. కేసీఆర్ ఒక ద్రోహి ఇచ్చేవాడికే... పంచే అధికారాన్ని ఇవ్వండి. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తనే... తెలంగాణ అభివఅద్ధి. నీతివంతమైన పాలన సాధ్యమని అన్నారు.
పారదర్శక పాలన తెలంగాణలో రావాలంటే బీజేపీకి ఓటు వేయాలని, ఒక కుటుంబం కోసమేనా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నదమీ, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వని కేసీఆర్, తన కుటుంబంలో మాత్రమే ఉద్యోగాలు ఇచ్చుకున్నాడని ఎద్దేవా చేశాడు. టిఆర్ఎస్ పార్టీలోని మంత్రులు, ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ ఒకసారి ఆలో చించండిమీ పార్టీలో మీరెప్పటికీ ముఖ్యమంత్రి కాలేరు. కెసిఆర్ తన కొడుకు కేటీఆర్‌ని ముఖ్యమంత్రి చేయాలని చూస్తున్నాడు. మీకెవరికి ముఖ్యమంత్రి అయ్యే అర్హత లేదా? మీరు సీఎం పదవికి అర్హులు కారా? ఇప్పటికైనా మీరంతాఆలోచించాలని తెరాస నాయకులను కోరారు.

**చలిగల్ బీడీ కార్మికులతో బండి సంజయ్**

జగిత్యాల జిల్లా చలిగల్ గ్రామంలోని బీడీ ఫ్యాక్టరీని సందర్శించిన బండి సంజయ్, అక్కడి బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బీడీ కార్మికులు తమ సమస్యలను చెప్పుకున్నారు. జగిత్యాల జిల్లా పరిధిలో 6 లక్షల మంది వరకు బీడీ కార్మికులు, 14 బీడీ పరిశ్రమలు ఉన్నా, కనీసం మాకు ఇక్కడ 'ఈఎస్ఐ హాస్పిటల్' కూడా లేదని బీడీ కార్మికులు వాపోయారు. ఈఎస్ఐ హాస్పిటల్ వచ్చేలా, మా కార్మికులను ఆదుకునేలా చూడాలనికార్మికులు కోరగా, తప్పకుండా జగిత్యాలలో 'ఈఎస్ఐ హాస్పిటల్' వచ్చేలా కఅషి చేస్తానని బీడీ కార్మికులకు బండి సంజయ్ హామీ ఇచ్చారు.

# రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న 3 లక్షల 15 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**
వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.
రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యులు మల్లికార్జున ఖర్గే అడిగిన ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ రాతపూర్వకంగా సమాధానమిస్తూ.. రైల్వే శాఖలో ఉన్న ఖాళీ ఉద్యోగాల జాబితాను విడుదల చేశారని వినోద్ కుమార్ తెలిపారు. సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో 17,134 వివిధ కేటగిరీల




ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వినోద్ కుమార్ వివరించారు.
రాష్ట్రం నుంచి ఎన్నికైన నలుగురు బీజేపీ ఎంపీలు ఖాళీగా ఉన్న రైల్వే ఉద్యోగాల భర్తీ కోసం ఎందుకు పట్టించుకోవడం లేదని వినోద్ కుమార్ ప్రశ్నించారు. రాష్ట్రానికి చెందిన నిరుద్యోగ యువకులు రైల్వే ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేసుకొని ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా బిజెపి రాష్ట్ర ఎంపీలు కఅషి చేయాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.
రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నోటిఫికేషన్స్ జారీ చేస్తూ.. ఉద్యోగ నియామకాల ప్రక్రియను వేగవంతం చేసిన విషయాన్ని వినోద్ కుమార్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.
కేంద్ర ప్రభుత్వం కూడా రైల్వే శాఖ తో పాటు వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం చర్యలు తీసుకోవాలని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీ కోసం కఅషి చేయాలని వినోద్ కుమార్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి డిమాండ్ చేశారు.

### నరేష్ పుట్టినరోజు

## సందర్భంగా పండ్లు పంపిణి

**జనగామ డిసెంబర్ 12 (ప్రజామంటలు):** తేలు నరేష్ పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లా ఆస్పత్రిలో రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో గ్రీన్ మార్కెట్ వెనుక ఉన్న నిరుపేద కుటుంబాలకు అరటి పండ్లు బిస్కెట్లు పంపిణీ చేసి ఘనంగా జన్మదిన



వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనగామ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ రాజు మాట్లాడుతూ.... భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ టీం ఎర్రం శివ, కొలిపాక రాజు, తేలు రమేష్, యాసర బోయిన నాగరాజు, దురిశెట్టి రాకేష్ పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ దే అధికారం

### మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

**జనగామ డిసెంబర్ 12 (ప్రజామంటలు):** వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారం అని అందుకు అనుగుణంగా పార్టీ బలోపేతానికి పిసిసి సిద్ధం చేసిందని టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. సోమవారం హైదరాబాద్ లో



స్వగృహంలో నూతనంగా టిపిసిసి ఉపాధ్యక్షులుగా ఎన్నికైన దొమ్మటి సాంబయ్య పొన్నాల లక్ష్మయ్యని మర్యాద పూర్వకంగా కలిశారు. పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నూతన కమిటీని ఏఐసిసి నియమించినట్లు తెలిపారు. కొత్త కమిటీతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సమ్మయ్య యాదవ్, రాపోలు రామ్మూర్తి, ప్రదీప్ రెడ్డి అల్లం కొలిపాక సతీష్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ ఇబ్రహీం పాషా తదితరులు పాల్గొన్నారు.

### మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు

## వడ్డెర సంఘం నాయకులచే సన్మానం

**గొల్లపల్లి డిసెంబర్ 12 (ప్రజామంటలు)**: గొల్లపల్లి మార్కెట్ కు నూతనంగా ఎన్నికైన చైర్మెన్ కంపెల్లి హనుమద్లు వైస్ చైర్మన్ కనుకుట్ల లింగారెడ్డి గొల్లపల్లి వడ్డెర



సంఘం నాయకులు రాష్ట్ర కార్యదర్శి శివరాత్రి తిరుపతి, మండల అధ్యక్షులు ఈడగోటీ గంగయ్య, కోశాధికారి ఓర్సు యాదగిరి, గ్రామ అధ్యక్షులు మగెని మహేష్, ఉపాధ్యక్షులు దండ్ల నారాయణ, కోశాధికారి గండికోట విజయ్, దాండ్ల పండు, ఒర్సు సుధాకర్ కుల సభ్యులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

## బట్టుగుట్ట మల్లన్న స్వామి జాతర

**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 12 (ప్రజామంటలు):** మండలంలోని వర్షా కొండ గ్రామంలో బట్టుగుట్ట మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి



కార్యక్రమంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్ రావు, సర్పంచ్ దొంతుల శ్యామల తుకారాం, ఉప సర్పంచ్ మంగిలి పెల్లి లక్ష్మణ్, ఎంపీటీసీ పొనుకంటి చిన్న వెంకటి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దోమకొండ చిన్న రాజన్న టిఆర్ఎస్ నాయకులు సురేష్ రెడ్డి, జేడి సుమన్, సత్యనారాయణ, యాదవ సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

### గాంధీ ఆసుపత్రిలో మెరుగ్గా

## సెక్యూరిటీ, శానిటేషన్ విభాగాలు

### గాంధీ పాలనా యంత్రాంగం ప్రత్యేక కార్యచరణ

### ఆధునిక టెక్నాలజీ, యంత్రాల వినియోగం

**సికింద్రాబాద్ డిసెంబర్ 12 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ ఆసుపత్రిగా ఖ్యాతి గాంచిన గాంధీ ఆసుపత్రిలో పేషంట్లు, వారి సహాయకులు,సందర్శకుల సౌకర్యార్థమై పాలనయంత్రాంగం పలు చర్యలు చేపట్టారు.



ముఖ్యమంత్రి కేసీఆర్, హెల్త్ మినిస్టర్ టి.హరీష్ రావు ఆదేశాలకు అనుగుణంగా గాంధీ ఆసుపత్రిలో సెక్యూరిటీ, శానిటేషన్ విభాగాల్లో ఎప్పటికప్పుడు మెరుగైన పనితీరుకు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. నిత్యం గాంధీ ఆసుపత్రికి వేలాది మంది రాష్ట్రం నలుమూలల నుంచి సందర్శకులు, పేషంట్లు వస్తుంటారు. దాంతో ఆసుపత్రి లోని వార్డులు, ఆవరణ ఎప్పుడు రద్దీగా ఉంటుంది. అలాగే వాహనాల సంఖ్య బాగానే ఉంటుంది. ఈ క్రమంలో పేషంట్లు, వారి సహాయకులు, డాక్టర్ల రక్షణార్థం, సౌకర్యార్థమై గాంధీ ఆసుపత్రి పాలన యంత్రాంగం జీడీఎక్స్ మ్యాన్ పవర్ కాంట్రాక్ట్ సహాకారంతో పలు చర్యలు చేపట్టింది. విధుల్లో ఉన్న డాక్టర్లపై కొందరు దాడులకు పాల్పడటం , తరచుగా మొబైల్ ఫోన్లు, వాహనాలు చోరికి కావడం సాధరణం కావడంతో ఆసుపత్రి వైద్యాధికారులు ఉన్నతాధికారులకు లేఖలు రాయగా, స్పందించిన ఉన్నతాధికారులు పాత కాంట్రాక్ట్ గడువు ముగిశాక పాతవారికి రెన్యూవల్ చేయకుండా, కొత్తగా టెండర్లు పిలిచి ప్రముఖ మ్యాన్ పవర్ సంస్థ జీడీఎక్స్ ఫెసిలిటి మేనేజ్ మెంట్ అనే కంపెనీకి సెక్యూరిటీ, శానిటేషన్ పనుల నిర్వహణను అప్పగించారు. గతంలో సెక్యూరిటీ సిబ్బంది కేవలం 86 మంది ఉండగా, ప్రస్తుతం 170 మందికి పెంచారు. అలాగే శానిటేషన్ సిబ్బంది 170 నుంచి 280 మందికి పెరిగారు. గతంలో సెల్లార్ తో పాటు ఆయా వార్డుల్లో ఎలకల బెడద తీవ్రంగా ఉండగా, వీటివలన పారిశుద్ధ సమస్యలతో పాటు ఎలుకలు కొరకడం వలన కరెంట్ తీగలు డ్యామెజ్ అయి పలు సార్లు షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదాలు సంబవించి, భారీ నష్టం వాటిల్లింది. కొత్త కాంట్రాక్ట్ సిబ్బంది ఎలుకల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎలుకల బోనులు పెట్టి వాటిని నియంత్రించగా, ప్రస్తుతం ఎలుకలు లేకుండా పోయాయి. అలాగే సెల్లార్ లో మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమలు, దుర్వాసన తీవ్రంగా వ్యాపించేది. మురికి కాల్వలను శుభ్రం చేయయడంతో సెల్లార్ లో మురికి నీరు జామ్ కావడం లేదు. దవాఖాన లోనికి వెళ్ళే అన్ని గేట్ ల వద్ద



సెక్యూరిటీ సిబ్బంది ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా చెక్ చేస్తుండటంతో చాలా వరకు గుట్కాలు, పాన్లు, మద్యం సీసాల అక్రమ రవాణాకు తెరపడింది అని చెప్పవచ్చు. మహిళల తనిఖీ కోసం పత్యేక క్యాబిన్ లను ఏర్పాటు చేశారు. సోమవారం తాజాగా స్కూటర్ కు తాళాలు పెట్టి ఓ డాక్టర్ మరిచిపోవడంతో, గుర్తించిన సెక్యూరిటీ సదరు తాళం చెవులు డాక్టర్ కు అప్పచెప్పారు. అలాగే ఓ వైద్యుడు తన విలువైన ల్యాప్ టాప్ పోగొట్టుకోగా, దానిని వెతికి తిరిగి దానిని డాక్టర్ కు సెక్యూరిటీ అప్పచెప్పారు. అటు శానిటేషన్, ఇటు సెక్యూరిటీ విభాగాల్లో చాలా మార్పులు తీసుకొచ్చినట్లు, మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి ఎప్పటికప్పుడు అధికారుల సూచనలు పరిగణలోనికి తీసుకొని అమలు చేస్తున్నట్లు గాంధీ ఆసుపత్రి జీడీఎక్స్ కంపెనీ మేనేజర్ కే. రవికుమార్ తెలిపారు. ప్రస్తుతం గాంధీ దవాఖానలో 350 కు పైగా సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణలో అన్ని మార్గాలు, వార్డులు, అత్యవసర విభాగాలు నిఘాలో ఉన్నాయని, 24 గంటల పాటు నిబద్ధతతో కూడిన పర్యవేక్షణ చేస్తున్నామని చీఫ్ సెక్యూరిటీ అధికారి బి. శివాజీ పేర్కొన్నారు. శానిటేషన్ పనుల్లో ఆధునిక యంత్రాలను వినియోగిస్తున్నారు. గాంధీ లో ప్రస్తుతం ట్రీ కట్టింగ్, వాక్యూమ్ మిషన్, సింగిల్ డిస్క్ ఫ్లోర్ క్లీనింగ్, ఫాగ్ మిషన్, పేస్ట్ కంట్రోల్ మిషన్లను వాడుతున్నామని, సీలింగ్ ఫ్యాన్లు, గ్లాస్ క్లీనింగ్ లు, స్క్రబ్బింగ్ మిషన్ లు ఉన్నాయని శానిటేషన్ సూపర్ వైజర్ బాబురావు తెలిపారు.

### విద్యార్థులు భారతీయ సాంస్కృతి,

## సాంప్రదాయ, కళల్లో నైపుణ్యాన్ని సాధించాలి

### జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

**జనగామ డిసెంబర్ 12 (ప్రజామంటలు):** జాతీయస్థాయి కళా ఉత్సవ్ కు ఎంపికైన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు భారతీయ సంస్కృతి, సాంప్రదాయ కళల్లో నైపుణ్యాలను పెంచుకోవాలని జిల్లా పాలన అధికారి సిహెచ్. శివలింగయ్య అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి జాతీయస్థాయికి తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించబోతున్న మన జిల్లా విద్యార్థులను ఆయన అభినందించారు, గత నెలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన 19 మంది విద్యార్థులు ఈనెల 6 ,7 తేదీలలో శిల్పారామం హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో పాల్గొన్నారు. వివిధ కళారూపాల్లో వారి నైపుణ్యాలను ప్రదర్శించారు, ఆ పోటీలలో ఏకపాత్రాభినయంలో టీఎస్ ఎంఎస్ జఫర్గడ్ విద్యార్థిని కే.ప్రసన్న, జానపదం సెంట్ ఆల్ఫోన్స్ రఘునాథపల్లి విద్యార్థిని రిచిత, రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి 2023 జనవరి 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు ఒరిస్సా రాజధాని భువనేశ్వర్ లో జరిగే జాతీయస్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో పాల్గొననున్నారనీ



తెలిపారు. ఇతర విభాగాలలో ఏకపాత్రాభినయం భాను, రాఘవ, స్నేహ, చరణ్, గెలుపొందిన పిల్లలను ఆయన అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలో జనగామ జిల్లాకి కీర్తి ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఉన్న కళా నైపుణ్యాలను ప్రోత్సహించి వారి ప్రతిభ పాఠాలను వెలికి తీయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాశాఖ అధికారి కే. రాము, ఏఎంవో బి.శ్రీనివాస్, ఏ. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### సామాన్య పౌరునిగా ఫోన్ కాల్ చేసి

## వైద్య సేవలు కోరిన జిల్లా కలెక్టర్

**జనగామ డిసెంబర్ 12 (ప్రజామంటలు):** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య సమీక్ష నిర్వహిస్తున్న క్రమంలో వైద్య ఆరోగ్యశాఖ, ఎంసీఏహెచ్ లో అందుతున్న సేవలు గురించి డాక్టర్ సుగుణాకర్ రాజ్, ను తెలుసుకోని సామాన్య పౌరునిగా ఫోన్ కాల్ చేసిన జిల్లా కలెక్టర్ సంభాషణ పాలనాధికారి ఫోన్ చేయగా హెల్ప్ లైన్ డేస్క్ సిబ్బంది స్పందించారు. వైద్య సేవల కోసం పేషెంటు ను తీసుకొని హాస్పిటల్ వస్తున్నాము మాకు సేవలు అందిస్తారా అని అడగగా సిబ్బంది తీసుకొని రండి వైద్య సేవలు అందించుటకు, 24 గంటలు షిఫ్టుల వారీగా డాక్టర్స్, సిబ్బంది అందుబాటులో ఉన్నారని హెల్ప్ డెస్క్ సిబ్బంది సమాధానం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ శివలింగయ్య, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు తో మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు చలికాలంలో మరింత సేవలు అందించాలని వారికి కావాల్సిన సౌకర్యాలు అన్ని కల్పించాలన్నారు, త్రాగునీరు,మరుగుదొడ్లు, హాస్పటల్ అవరణంలో పరిశుభ్రత పాటించాలని, సీసీ కెమెరాలు, నిరంతరం పని చేయాలని, సెక్యూరిటీ సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని అన్నారు. చలికాలం దృశ్య హీటర్స్, గీజర్స్, ఏర్పాటు చేయాలని హాస్పటల్ లో గర్భిణీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు వివిధ అనారోగ్య సమస్యలపై వచ్చే రోగులకు, అందించే సేవలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా



అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎన్సియూ, మొదటి స్థానం, సహజ (ప్రసవాలు) కాన్పులలో రెండవ స్థానం, వైద్య సేవలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్. పి. సుగుణాకర్ రాజ్, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

### నూక పెల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ

## సదుపాయాలకు నిధులు మంజూరు

### ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే సంజయ్

**జగిత్యాల డిసెంబర్ 12 (ప్రజామంటలు):** పట్టణానికి చెందిన నుకపల్లి అర్బన్ హౌసింగ్ కాలని కెసిఆర్ కాలనికి డ్రైనేజీ, సెప్టిక్ ట్యాంక్ లు,



కరెంట్, నీటి సదుపాయాల నిమిత్తం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ ను, మంత్రి ప్రశాంత్ రెడ్డి ని 25 కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరగా వారు గృహ నిర్మాణ శాఖ ఎం.డి. సునీల్ శర్మకు నిధుల మంజూరుకు ఆదేశించగా ఈ సునీల్ శర్మ ని నిధుల కేటాయింపు పై వారి కార్యాలయంలో కలవడం జరిగింది. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సీసీ రోడ్ల నిర్మాణం నిమిత్తం 10 కోట్లు మంజూరు చేయగా ముఖ్యమంత్రి కేసిఆర్ కు, మంత్రి ప్రశాంత్ రెడ్డి, దయాకర్ రావు లకు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

## చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 12 (ప్రజామంటలు):** మండలంలోని వర్షకొండ గ్రామం బస్టాండ్ ఆవరణలో చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ



తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత చాకలి ఐలమ్మ అని అన్నారు. విగ్రహ దాత మీరా రాజేందర్. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్ రావు, సర్పంచ్ దొంతుల శ్యామల తుకారాం, ఉపసర్పంచ్ మంగిలి పెల్లి లక్ష్మణ్, ఎంపీటీసీ పొనుకంటి చిన్న వెంకటి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దోమకొండ చిన్న రాజన్న,చాకలి కుల సంఘ సభ్యులు, యూత్ సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు సురేష్ రెడ్డి, లక్ష్మీపతి, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు తోకల శేఖర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### బిజెపి సిద్ధాంతాల గూర్చి

## మోర్చాలకు అవగాహన

**గుంతకల్లు డిసెంబర్ 12 (ప్రజామంటలు):** మండల ప్రభాస్ యోజన కార్యక్రమంలో భాగంగా సోమవారం అనంతపురం జిల్లా అశోక్ నగర్ లో అక్కడున్నటువంటి కార్యకర్తలతో కలిసి మండల పర్యటన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలకు కలిసి వివిధ మోర్చాల




కమిటీల్ని పూర్తి చేయడం మన పార్టీ యొక్క సిద్ధాంతాన్ని వారికి తెలియజేయడం కొంతమంది మహిళల్ని పార్టీలో ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రభాస్ యోజన అశోక్ నగర్ విస్తారక్ మరియు బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వనగంది విజయలక్ష్మి, అశోక్ నగర్ మండల అధ్యక్షుడు శ్యామ్ సుందర్, కిసాన్ మూర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజి బాబు, మండల ఉపాధ్యక్షులు రవికుమార్, ఐటీ సెల్ జిల్లా కన్వీనర్ గౌతమ్ తో కలిసి మండల పర్యటన చేసారు.



జగిత్యాల మండలం చలిగల్ గ్రామములో నంబి వేణుగోపాలచార్య కౌశిక పర్యవేక్షణలో శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. పాల్గొన్న చలిగల్ గ్రామ సర్పంచ్ ఎల్లా గంగనర్సు రాజన్న, ఉప సర్పంచ్ నలువల పద్మ తిరుపతి, గ్రామస్థులు, భక్తులు

# తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ ఎత్తులు!

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ వేడెక్కింది. వచ్చే ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా అధికార పార్టీ నేతలు పావులు కదుపుతున్నారు. పరిస్థితులను, పరిణామాలను తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు. సెంటిమెంట్లతో ముందుకు సాగేలా పరిస్థితులను మార్చుకుంటు న్నారు. ఈ క్రమంలో మారు విభజన అంశాలు మళ్లీ తెరపైకి వస్తున్నాయి కవితకు సిబిఐ నోటీసులు, విచారణను వీరోచి తంగా మలచుకునేలా కెసిఆర్ వ్యూహాలు పన్నుతున్నారు. విభజన చట్టంపై మాజీ ఎంపి ఉండవల్లి మాటలను తమకు అనుకూలం గా మలచుకుని మళ్లీ సెంటిమెంట్ రెచ్చగొట్టే పనిలో వైసిపి ఉంది. దీనిని తెలంగాణలో కూడా బిఆర్ఎస్ ఇప్పుడు మరింత రాజేస్తోంది. మొత్తంగా మళ్లీ అధికారం లక్ష్యంగా రాజకీయ డ్రామాలు నడుస్తున్నాయి. సుప్రీం కోర్టు సూచిస్తే రెండు తెలుగు రాష్ట్రాలు మళ్లీ కలసిపోవాలన్నదే తమ పార్టీ విధానమని వైసీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి చేసిన ప్రకటన వెనక పెద్ద వ్యూహం దాగి వుంది. విభజనకు మేము మాత్రమే వ్యతిరేకంగా నిలిచామని, జగన్ చివరి వరకు విభజన జరగగకుండా అడ్డుకున్నారని ప్రజల్లో సానుభూతి పొందే ప్రయత్నాలు మొదలయ్యాయి. దీంతో ప్రజలు జగన్ పట్ల సానుకూలత చూపి మళ్లీ తమ వైపే ఉంటారన్న వ్యూహం దాగివుంది. సజ్జల ప్రకటనను తెలంగాణలో తమకు అనుకూలంగా మలచుకోవాలన్న యత్నాలను బిఆర్ఎస్ కూడా చేపట్టింది. ఇక్కడ బిఆర్ఎస్, అక్కడ వైసిపిలు ఇలా పరస్పరంగా తమకు అనుకూలంగా పరిస్థితులు మలచుకుంటున్నారు. సజ్జల ప్రకటనపై తెలంగాణలో వివిధ పార్టీల నాయకులు విమర్శలు గుప్పించారు. తెలంగాణను అవమానిస్తున్నారని విమర్శలకు పదను పెట్టారు. అయితే ఎపిని మళ్లీ మద్రాస్‌లో కలుపుతారా అని విమర్శలు చేస్తున్నారు. రాష్ట్ర విభజన జరిగి ఎనిమిదేళ్లు అయ్యాక ఇప్పుడు సజ్జల మళ్లీ కలసిపోవడానికి సిద్ధమని ప్రకటించడంలో రాజకీయ వ్యూహం లేకుండా మాట్లాడలేదని గమనించాలి. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందని పేర్కొంటూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్ విచారణకు వచ్చినప్పుడు, ఎనిమిదేళ్ల తర్వాత ఇప్పుడు ఈ పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం లేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫు న్యాయవాది తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ దీనిని తప్పుపట్టడంతో రాష్ట్ర విభజన సక్రమంగా జరగ లేదన్న పిటిషనర్ల అభిప్రాయంపై మాట్లాడకుండా రెండు రాష్ట్రాలూ మళ్లీ కలసిపోతే మంచిదే అని సజ్జల మాట్లాడటం రాజకీయంగా దుమారం లేపడానికే అన్నది ప్రతి ఒక్కరూ భావిస్తున్నాదే. సజ్జల ప్రకటన తర్వాత తెలంగాణలో వివిధ రాజకీయ పార్టీలు, అధికార బిఆర్ఎస్ నాయకులు విమర్శలు అందుకున్నారు. ఆంధ్రా కుట్రలు మళ్లీ మొదలయ్యాయని బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ సెంటిమెంటును మళ్లీ రగిలించడంతో ముందుకు సాగుతున్నారు. మరోవైపు ఉండవల్లితో కెసిఆర్ ఇప్పటికే మంతనాలు జరిపారు. ఉండవల్లి వ్యాఖ్యలు,దానికి సజ్జల వ్యాఖ్యలు తోడవడం అంతా ఓ వ్యూహం ప్రకారం జరుగుతున్నదే అన్న సంగతి గమనించాలి. పార్టీ గురించి ఉండవ ల్లితో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ మధ్య సుదీర్ఘంగా మంతనాలు జరపడం,కేసీఆర్ తన పార్టీ బిఆర్ఎస్‌ను ఆంధ్రప్రదేశ్‌లో కూడా విస్తరించ వచ్చునని ఉండవల్లిని దగ్గరకు తీసుకున్నారన్న ప్రచారం ఉంది. గత ఎన్నికల్లో తెలుగుదేశం అధినేత చంద్రబాబు కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకొని తెలంగాణలో పోటీ చేయడంతో..తెలంగాణ సెంటిమెంటును రగిలించి ఎన్నికల్లో కెసిఆర్ తనకు అనుకూలంగా మార్చుకున్నారు. ఈ క్రమంలోనే ఇప్పుడు సజ్జల వ్యాఖ్యలను ఆసరాగా చేసుకుని మరోమారు తెలంగాణ సెంటిమెంట్‌తో ముందుకు పోవాలన్న కెసిఆర్ వైఖరిని అర్థం చేసుకోవాలి. తెలంగాణలో జరగ నున్న ఎన్నికల్లో కేసీఆర్ మళ్లీ తెలంగాణ సెంటిమెంటు అస్త్రాన్ని అందించ దానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. కవితపై కేసులను కూడా కెసిఆర్ తమకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నాలు సాగుతున్నాయి. విభజన జరిగిన ఎనిమిదేళ్ల తర్వాత సజ్జల మళ్లీ కలసిపోదామని ప్రకటించడం ద్వారా ఎపిలోనూ విభజన గాయాలు రగిలించే యత్నాలను ముమ్మరం చేస్తున్నారు. సజ్జలతో పాటు మంత్రులు కూడా ఇదే రాగం అందుకు న్నారు. కలసిపోదాం అన్న భావనతో ప్రజల్లోకి వెళ్లాలన్న రాజకీయ వ్యూహం పన్నుతున్నారు. రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకోలేదని తెలుసు. అయినా వైసీపీ నాయకులు ఈ అంశాన్ని తెరపైకి తెచ్చారు. ఈ వ్యాఖ్యల వల్ల రాష్ట్రంలోని ప్రధాన సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చడం ఒక ఎత్తు. ఎన్నికల్లో మళ్లీ అనుకూలతను సాధించడం మరో ఎత్తు. ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ప్రస్తుతం అధ్వాన్నంగా ఉంది. దీనిని గట్టెక్కడంతో పాటు విపక్ష టిడిపి దూకుడును అడ్డుకోవాల్సి ఉంది. టిడిపికి అనుకూలంగా పరిస్థితులు మారుతున్నాయి. టిడిపి అధినేత ప్రచారాలు, యాత్రలు వైసిపికి మింగుడు పడడం లేదు. పైకి వైసిపి గాంభీర్యం ప్రకటిస్తున్నా..లోపల మాత్రం ఎన్నికలను గట్టెక్కేదెలా అన్న భయంలో ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే ఎపి సెంటిమెంట్ రగిల్చేలా చేస్తున్నారు. వైసిపి వ్యూహం ఇక్కడ కెసిఆర్‌కు కలిసివచ్చేలా కూడా ఉంది. ఇప్పుడు తెలుగు రాష్ట్రాలు మళ్లీ కలిసిపోతాయని చెప్పడం కూడా రాజకీయ ఎత్తుగడ తప్ప మరోటి కాదు. మొత్తంగా రానున్న ఎన్నికల నాటికి ఈ వ్యవహారం మరింత ముదరనుంది. తమకు అనుకూలంగా పరిస్థితులు మార్చుకోవడానికి రంగం సిద్ధం చేసుకున్నారు.






## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం


"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్

## స్నేహం

ఆదివారం బడికి సెలవు. యుద్ధ వీరునిలా రాము క్రికెట్‌బ్యాట్‌తో నిలబడ్డాడు.

అమ్మ నేను క్రికెట్ ఆట ఆడుకోవడానికి పోతున్నాను శ్రీకాంత్ అమ్మతో అన్నాడు. అలాగే నీకు టిఫిన్ దోశలు చేసి పెడతా అన్నది వాళ్ళ అమ్మ. అమ్మా నాకు ఒక్కడికేనా మా మిత్రులకు కూడా పెడతావా అన్నాడు ముద్దుగా శ్రీ కాంత్. ఓ అందర్నీ తీసుకొని రారా కలిసే టిఫిన్ చేద్దురు గాని అన్నది అమ్మ ఆప్యాయంగా.



రాజు మిత్రులంతా కలిసి క్రికెట్ ఆట ఆడారు అలసిపోయే వరకు బౌలింగ్, బ్యాటింగ్, రన్నింగ్ లు చేసారు. ఆడుకొని అధిక పరుగులు చేసిన రాము టీం గెలిచింది.

మా అమ్మ టిఫిన్ చేసి పెడతా అన్నది పోయి తిందామా అన్నాడు శ్రీకాంత్. ఓ అలాగే పోతూ పోతూ స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొట్టితే మంచిగా ఉంటుంది అన్నాడు రాము. అలాగే నడవండి అన్నారు మిత్రులంతా.

ఇంటికి పోయి అమ్మ పెట్టిన టిఫిన్ అందరూ తిని ఎవరిళ్లకు వాళ్లు పోయారు.


– పెందోట వెంకటేశ్వర్లు
సిద్దిపేట, 94405 24546

## పిల్లి – పిచుక

చెట్టుమీదున్న అందమైన పిచుకను చూడగానే పిల్లికి తినాలనిపించింది. చెట్టుపైన పిచుక ఒంటరిగా వున్న సమయంలో స్నేహంగా మాట్లాడుతూ చెట్టెక్కి దగ్గరకు రాగానే భయంతో ఎగిరి పైకొమ్మ మీద కూర్చొంది.

" ఏం పిచ్చుకా ఎగిరిపోయావు. నేనంటే భయమా, నీతో స్నేహంగా మాట్లాడటానికి వచ్చాను "

"నాకు పిచుకలు తప్ప ఎవరిని చూసినా భయమే ... అంతెందుకు పావురాన్ని చూసినా ఎగిరిపోతాను." అంది.



నిరుత్సాహంతో పిల్లి చెట్టు దిగింది. తానుంటున్న చోటుకెళ్ళి పిల్లి బాగా ఆలోచించింది. చెట్టుపైన పక్షులు లేని సమయంలో మాయ మాటలు చెప్పి కిందకు పిలిపించి తన దగ్గరకు రాగానే పిచుకను పట్టుకొని చంపి తినాలనుకొంది.

ఒకరోజు చెట్టుపైన ఒంటరిగా వున్నసమయంలో "పిచ్చుకా నీ కోసం గింజలు, పండ్లు దాచిపెట్టాను తింటావా "

"పిల్లి మిత్రమా ఈ పట్టణంలో గింజలూ, పండ్లు తిని చాలా రోజులయింది. ఎక్కడా "

"నేను నివసిస్తున్న చోట దాచి పెట్టాను పోదామా ... " అంది పిల్లి

" చాలా దూరమా "అడిగింది

"ఎగిరేపక్షివి నీవే దూరమంటే ఎలా.. "

సరేనంటూ పిల్లి వెళ్తుంటే వెనుకనే పిచుక ఎగురుతూ వెళ్ళసాగింది కొంత దూరం వెళ్ళగానే "పిల్లి మిత్రమా ఇంకా ఎంత దూరం"

" అదిగో అక్కడ " అంటూ తానుంటున్న చోటు చూపించింది

"అక్కడా .. నేను రాను... నాకు భయం "అంటూ వెనక్కు తిరిగి వెళ్ళిపోయింది. "ప్చ్... పిచుక తప్పించుకొంది' అని మనసులో అనుకొంటూ మరుసటి రోజు చెట్టుదగ్గరకు వెళ్ళింది.

'పిచుక మిత్రమా ఎందుకంత బయపడ్డావు "

"పిల్లి మిత్రమా నీవుంటున్నది సెల్ ఫోన్ టవర్ క్రింద,దాని రేడియషన్ వలన మా అమ్మ చనిపోయింది ,మా పిచుక వంశం వారు చాలా మంది చనిపోయారు .ప్రజలలో చాలామంది పిల్లలకు సెల్ ఫోన్ రేడియషన్ వలన చాలా జబ్బులు వచ్చిందట, అక్కడికి రాను. నీవు కూడా అక్కడ ఉండవద్దు, వేరొక చోటుకు వేళ్ళు " అంది.

పిచుక మాటలకు పిల్లి మనసులో నవ్వుకొంటూ సెల్ ఫోన్ టవర్ దగ్గరకు వెళ్ళి మరలా ఆలోచించసాగింది.

కొత్త ఆలోచనకలిగింది, తప్పకుండా పిచుక తనకు ఆహారమవుతుందని సంతోషపడింది .

ఈలోపునే సెల్ ఫోన్ టవర్ రేడియేషన్ వలన పిల్లికి ఆరోగ్యం దెబ్బతినడంతో ఆ చెట్టు దగ్గరకు నడచి శక్తి లేక అక్కడే ఉండిపోయింది .సెల్ ఫోన్ రేడియషన్ ఎంతటి ప్రమాదకరమైనదో పిల్లి తెలుసుకొంది . కొత్తచోటుకు ఎక్కడైనా వెళ్ళాలని ఆలోచించసాగింది పిల్లి .

– ఓట్ర ప్రకాష్ రావు
తిరుత్తణి, 09787446026

# అలనాటి మేటి భావకవి అప్పారావు

## డిసెంబర్ 13... బసవ రాజు అప్పారావు జయంతి

తెలుగు వారికి అత్యంత ఇష్టమైన వంకాయ పై పద్యాలు పాటలు బహు తక్కువే.

"వంకాయ వంటి కూరయు
పంకజముఖి సీతవంటి భామామణియున్
శంకరునివంటి దైవము
లంకాధిపు వైరివంటి రాజును గలడే"...వంకాయ కూర లాంటి కూర, సీత వంటి స్త్రీ, శంకరుని లాంటి దైవం, రాముని లాంటి రాజూ ఉన్నారా? లేనే లేరని భావం. అంటే పోలిక చెప్పడానికి మరొక టి కాక వంకాయనే ఎంచుకున్నారంటే వంకాయ కూర అంత రుచిగా ఉంటుందని భావం కవిది.

"గుత్తి వంకాయ కూరోయ్ బావా
కోరి వండినానోయ్ బావా గుత్తి
కూర లోపల నా వలపంతా
కూరపెట్టి నానోయ్ బావా"

జానపద బాణీలో తెలుగు వారికి ప్రియాతి ప్రియమైన గుత్తి వంకాయ కూర మీద ఈ వెర్రి పిల్ల పాట ఆ రోజులలో చాలా ప్రసిద్ధం. బందా కనకలింగేశ్వర రావు విలక్షణ మయిన గళంలో నుంచి జాలువారిన ఈ పాట ఆ రోజుల్లో తెలుగు వారి ప్రతీ నోటా నానేది. అసంకిల్పితంగా బహిర్గతం అయ్యేది.

గుత్తి వంకాయ కూరోయ్ బావా ... అన్న పాటను రాసింది బసవరాజు అప్పారావు. దానిని పాడి, రికార్డుగా యిచ్చి ప్రచారం చేసింది: బందా కనక లింగేశ్వరరావు.

ఇది నిజం చిత్రంలో కూడా నాగభూషణం, గుమ్మడి, షావుకారు జానకిలపై చిత్రీకరించగా కొన్ని మార్పులతో జిక్కి అలవోకగా జానపద బాణీలో పడింది. అలాగే సూరిబాబు పాడిన "కొల్లాయి గట్టితేనేమి? మా గాంధి మాలడై తిరిగితేనేమి?" అప్పట్లో ప్రతి గొంతుకలో మారుమ్రోగింది. దీనిని రాసింది కూడా బసవ రాజు అప్పారావే. ,"నన్నెవ్వరాపలేరీవేళ నా ధాటికోపలేరీ వేళ.. నోట పలికేదంత పాటగా మోగేను కోటివరహాలెత్తు కెత్తుగా తూగెను.. గుండు తా తా మంటు కొట్టినట్టుగ నేటి పండితులు తారెత్తి పరుగుచ్చుకోవాలి".. ఇలా ఒక సుడిగాలిలా కవితావేశం కట్టలు తెంచుకునేది.



తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రియలు ప్రత్యేకతలను సంతరించుకాగా, భావ కవిత్వం కూడా ఒక ప్రత్యేక ప్రక్రియే. దేవులపల్లి కఅష్ణశాస్త్రి, నండూరి సుబ్బారావు, బసవరాజు అప్పారావులు "భావకవులు" అనబడే వారు ఆ కాలంలో.


గురజాడ మరణం తర్వాత పాటగా మోగిన కవి అప్పారావు. కోయిల పాటలకు, గురజాడ తర్వాతి తక్షణ కవి బసవరాజు అప్పారావు. "కోయిలా కోయిలా కూయబోకే, మామిడి చెట్టును అల్లుకున్నదీ మాధవి లతొొకటీ, ఎద మెత్తనొటకై సొబగొందరా, రాబోకు రాబోకురా చంద మామ".. ఇలా జనం మెచ్చిన గీతాలకు ఊపిరిపోసిన కవి బసవరాజు. కేవలం ముప్పై తొమ్మిదేళ్లు మాత్రమే బతికి, అపార కవిత్వావేశంతో ఎలుగెత్తి పాటలు పాడి చెలరేగిన కవిత్వ జంఝూ మారుతం బసవరాజు అప్పారావు. "ప్రేమ ఇచ్చిన ప్రేమ వచ్చును, ప్రేమ కలుగక బతుకు చీకటి" అని గురజాడ రాస్తే, 1920ల్లో "ప్రేమకన్నను ఎక్కు/ వేముందిరా ఎల్ల/ కామ్య పదవులకన్న/ ప్రేమ ఎక్కువరా... ప్రేమించు సుఖముకై/ ప్రేమించు ముక్తికై/ ప్రేమించు ప్రేమకై/ ఏమింక వలయురా" అని రాసింది అప్పటికి పాతికేళ్ల వయసులోని బసవరాజు అప్పారావు. భావ కవిగా, జాతీయ గీతాలు రాసిన కవిగా, సహాయ సంపాదకునిగా అలనాడు తెలుగు వారికి సుపరిచితుడైన బసవరాజు అప్పారావు (1894–1933) ఆంధ్రనియోగి బ్రాహ్మణ కుటుంబీకు లైన, పిచ్చయ్య గారు వెంకమ్మలకు కఅష్ణాజిల్లాలో బెజవాడ దగ్గరనున్న పటమట గ్రామంలో, 1894 డిసెంబర్ 13న జన్మించాడు. మేనమామలగు గోవిందరాజులవారి యింట పెరిగాడు.

మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో బి.ఏ. పాసైనాడు. 1916లో రాజ్యలక్ష్మమ్మని వివాహం చేసుకొన్నాడు. గాంధీ ఉద్యమంతో సంబంధం పెట్టుకొని, జాతీయ గీతాలు వ్రాశాడు. 1921 ప్రాంతంలో ఆంధ్రపత్రిక, భారతికి సహాయ సంపాదకుడుగా పనిచేశాడు. 1927 లో బెజవాడలో న్యాయవాద వఅత్తి చేపట్టాడు. బసవరాజు అప్పారావు, దేవులపల్లి కఅష్ణశాస్త్రి, నండూరి సుబ్బారావులు "భావకవులు" అనబడే వారు ఆ కాలంలో. అప్పారావు సరళ శైలిలో గీతాలు వ్రాస్తే, నండూరి జానపద శైలిలో గేయాలు వ్రాసేవాడు. అందుకే దేవులపల్లి "సుబ్బారావు పాట నిభఅత సుందరం, అప్పారావు పాట నిసర్గ మనోహరం" అని అన్నాడు. దేశాటన మన్నా, వినోద గోష్ఠియన్నా, కవిత్వమన్నా అప్పారావుకు ప్రీతి. అయన దర్శించని మహానగరముగాని, పుణ్యక్షేత్రముగాని లేదు. చవిచూడని సారస్వత విశేషమును గానరాదు. గొప్ప విద్వాంసుడు, విజ్ఞాని, రసికుడు. అయన కవిత్వము భావగర్భితమై, ప్రేమ పూరితమై, హఅదయ రంజకముగా ఉండెడిది. అప్పారావు విద్యావంతుడు, కవి, పత్రికా రచయిత, న్యాయవాది, సాహిత్య పరిశీలకుడు. కఅష్ణశాస్త్రి మాటల్లో అయితే "బసవరాజు మొట్టమొదటి భావకవి. అంతేకాదు, సాంఘిక సంస్కరణంతో కూడిన రాజకీయ సాహిత్యం రావడానికి జాతీయోద్యమం సందర్భం అయితే, తెలుగు సాహిత్యంలో ఆ అవసరానికి నిలబడిన కవి బసవరాజు అప్పారావు. నండూరి, కఅష్ణశాస్త్రి కన్నా ముందరే కవిత్వ రచన మొదలు పెట్టింది బసవరాజు. 'కుతుబ్ మినార్' అని 1932లో దిల్లీలో రాసిన కవిత పాద సూచికలో 'భావకవి సమ్రాట్' అని తనను తానే సంబోధించుకున్నాడు.

అప్పారావు వాయు సందేశమను పద్య కావ్యమును రచించాడు. కాని వ్రాతప్రతి కనపడలేదు. అయన వచన రచనలలో ఆంధ్రకవిత్వ చరిత్ర అచ్చుయినది. ఆంధ్రరత్న చరిత్రము, అరేబియన్ నైట్సు కథలు అచ్చు కాలేదు. ఆయన భార్య రాజ్యలక్ష్మి సౌదామిని కలం పేరుతో కవితలు వెలువరించారు. ఆమె భర్త ప్రముఖ కవి బసవరాజు అప్పారావు సాంగత్యంలో కవిత్వం పట్ల ఆసక్తి పెంపొందించుకుని కవయిత్రిగా ఎదిగానని స్వయంగా చెప్పుకున్నారు. ఈ క్రమంలో ఆమె హఅదయాన్ని కదిలించే కవితలు రాశారు. అప్పారావు – నేను పేరుతో ఆత్మకథ రచించారు. బసవరాజు అప్పారావు మరణా నంతరం బెజవాడలోని అప్పారావు మెమోరియల్ కమిటీ వారు 1934 సంవత్సరంలో ముద్రించిన "బసవరాజు అప్పారావు గీతములు" పుస్తకంలో ప్రచురించ బడినవి.

అప్పారావు వ్రాసిన పాటలను గూడవల్లి రామబ్రహ్మం తన సినిమా "మాలపిల్ల"లో (1938) పరిచయం చేశాడు. సూరిబాబు పాడిన "కొల్లాయి గట్టితేనేమి? మా గాంధి మాలడై తిరిగితేనేమి?" అప్పట్లో ప్రతి గొంతుకలో మారుమ్రోగింది. కాంచనమాల సుందరమ్మలు పాడిన "నల్లవాడే గొల్లపిల్లవాడే" చాలా ప్రాచుర్యం పొందిన పాట. "గుత్తొంకాయ్ కూరోయ్ బావా, కూరి వండినానోయ్ బావా" అనే పాటను బందా కనకలింగేశ్వర రావు పాడాడు.

తాజ్‌మహల్‌ను దర్శించినప్పుడే, "మామిడి చెట్టును అల్లుకొన్నదీ మాధవీల తొకటి" అనే పాటను రాశాడు. ఆయన వ్రాసిన లలిత గీతాలను టంగుటూరి సూర్యకుమారి, బాల మురళీ కఅష్ణ, రావు బాల సరస్వతీ దేవి మధురంగా పాడారు. అప్పారావు 1933 జూన్ 20న మరణించాడు.




–ఆర్కె సంగనభట్ల
9440595494

# ఓ చెట్టు కథ...

## (ఆత్మ త్యాగం)

చాలా కాలం క్రితం ఒక ఊరిలో చాలా పెద్ద ఫల వృక్షం ఉండేది. ఆ ఊర్లనే సదువుకునే ఆనందు అనే పిల్లవాడు కూడా ఉండేవాడు. ఆ పిల్లవాడికి ఆ చెట్టు అంటే ఎనలేని ప్రీతి. బాగా కాయిసు పడేవాడు. దాని చుట్టూ తిరుగుతూ ఎంతో ఆప్యాయంగా ఆ చెట్టు నీడన నిత్యం ఆడుకునేది. ఆనందు ఆ చెట్టుకు కాసిన పండ్లను తింటూ ఎంతో సంతోషంగా గడిపేవాడు. ఆ వృక్షం కూడా ఆ బాలుడిని అమితంగా ఇష్టపడేది.కాల కార్యక్రమంలో చెట్టు విస్తరించినట్లే ఆనందు కూడా పెరిగి పెద్దవాడయ్యాడు. ఇలా కొంతకాలం అయినంక ఒక రోజున ఆనందు చెట్టు వద్దకు వెళ్ళాడు.

" హాయ్ మిత్రమా...! ఎలా ఉన్నావు? రా...వచ్చి నా ఒడిలో ఆడుకో..." అన్న మాటలు చెట్టు పిలిచినట్టుగా అనిపించింది. "నేను ఇప్పుడు చిన్న పిల్ల వాడిని కాదు... ఆడుకోవ దానికి.. పెరిగి పెద్ద వాడిని అయ్యాను. చూస్తే అందరు నవ్వుతారు. చిన్న అవసరం కోసం ఇక్కడికి వచ్చాను. డబ్బులు ఉంటే ఇవ్వు " అని చెట్టును అడిగాడు. "నా దగ్గర డబ్బులు లేవు కానీ, నా పండ్లను తెంపి అమ్మితే నీకు డబ్బులు వస్తాయి. నీ అవసరం తీరుతుంది " అని చెట్టు అన్నది. వెంటనే అతడు సంతోషపడి పండ్లను తెంపి అమ్ముకున్నాడు. తన అవసరం తీర్చుకున్నాడు. కొంతకాలం వరకూ ఆయన ఆ చెట్టు వైపు చూడలేదు. ఇట్లా కొంత కాలం గడిచిన పిమ్మట మళ్లీ ఆ చెట్టు వైపు వచ్చాడు. బిడ్డను చూసి తల్లి ఆనంద పడ్డట్లు ఆ చెట్టు ఎంతో సంబరపడి " హాయ్ మిత్రమా... చాలా రోజులయింది నిన్ను సూడక.... రా.. కాసేపు నా



నీడ పట్టున సేదతీరు. వీలైతే కొద్దిసేపు ఆడుకో " అంది. నేను నీతో ఆడుకునే సమయం నాకు లేదు. నా పిల్లాపాపల కోసం ఒక ఇల్లు కట్టాలి. నీవు నాకు సహాయ పడతావా..? " అని ఆనందు చెట్టును ఆప్యాయంగా అర్థించాడు. దానికేం..! నీకు తప్పకుండా సహాయ పడతాను. నా కొమ్మలు నీకు ఉపయోగపడ తాయి. వాటిని కొట్టుకొని వెళ్లి ఇల్లు కట్టుకో "అని చెప్పింది. ఆ యువకుడు కొమ్మలు నరికి ఇల్లు కట్టు కున్నాడు.

ఆ తరువాత ఆనందు చాలా కాలం దాకా అటువైపు తిరిగి చూడలేదు. చెట్టు అతని రాక కోసం ఎంతో దిగులుగా ఎదురు చూడసాగింది. అనుకోకుండా నడి ఎండా కాలంలో ఆనందు ఆ చెట్టు వద్దకు వచ్చాడు. ఎంతో పొంగిన ప్రేమతో చెట్టు అతన్ని చేరదీసింది. బిగ్గరగా కౌగలించుకుంది.

"రా... ఆనందు. విశ్రాంతి తీసుకో. ఇప్పుడు ఏమైనా కావాలా అని ఎంతో నేనరుగా అడిగింది ".

"ఇది ఎండాకాలం కదా! ఉపశమనం పొందడానికి యాత్రకు పోవాలని ఉంది. కానీ నా వద్ద డబ్బులు లేవు. నీవు ఏమైనా నాకు సహాయపడగలవా....? అని ఆనందు మళ్లీ చెట్టును అడిగాడు. ఊ... తప్పకుండా సహాయం చేస్తాను. ఈసారికి నాకు ఉన్న అన్ని పండ్లను తెంపి అమ్ముకో. ఆ డబ్బులతో హాయిగా ఎంజాయ్ చేసి రా.." అని చెట్టు అంది. ఆనందు ఆ చెట్టు యొక్క పండ్లను అన్నింటిని తెంపి అమ్మాడు. వచ్చిన డబ్బులతో ఎన్నో ప్రదేశాలు చూసాడు.

చాలా కాలం తర్వాత ఆనందు ముసలివాడు అయ్యాడు. ఓ రోజున తన మనసులో... చెట్టు నాకు అడిగిందల్లా ఇచ్చింది. కానీ నేను చెట్టుకు ఏమిచ్చి రుణం తీర్చుకోవాలి? అని ఆలోచించసాగాడు. చెట్టు దగ్గరికి వెళ్లి ప్రణ మిల్లాడు. చెట్టు పుట్టినప్పటినుండి చచ్చిపోయే దాకా మనతోపాటే మనుగడ సాగిస్తున్న విషయం తెలుసుకున్నాడు. సచ్చినంక కూడా వృక్షాలు ఉపయోగపడతాయి అని అనుకున్నాడు. ఇది ఇలా ఉండగా ఒక నాడు ఆ ఊరిలో ఊరబోనాలు, వన వాసాలు వచ్చినాయి. ఆదివారం రోజున ఆ ఊరి జనమంతా చెట్ల కిందికి వెళ్లారు. ఆనందు కుటుంబం కూడా ఆ చెట్టు వద్దకు వెళ్లారు. ఆ తరువు మిక్కిలి ఆనంద పడింది. వచ్చిన వారంతా ఆ మహా బల వృక్షం కింద పొయ్యిలు పెట్టి వంటలు చేయడం మొదలుపెట్టారు. ఆ మంటల నుండి వెలువడిన పొగవల్ల చెట్టు కొమ్మలు, ఆకులు మాడిపోవడం జరిగింది. ఎంతో ఇబ్బంది పడ్డది. దానికి ఊపిరి ఆడలేదు. శ్వాస ఆగినంత పని అయ్యింది. చెట్టు తన ఆత్మ ఘోషను ఇలా వ్యక్తం చేసింది.

ఓ మానవులారా..! మీకు మా వృక్షాలము పుట్టినప్పటి నుండి మట్టిలోకి గిట్టే దాకా సహాయ పడుతూనే ఉంటం. ఎన్నో అవసరాలు తీరుస్తాం. మా నుంచి స్వచ్ఛమైన గాలిని మీకు ప్రాణవాయువుగా అందిస్తాం. ఎన్నో జీవ రాశులకు నివాసాలుగా ఉపయోగపడతాం. మా ఆకులతో, వేళ్ళతో మందులు తయారు చేస్తారు. అవి మీకు అనారోగ్యం జరిగినప్పుడు ఉపయోగపడగలవు. చెడు వాసన కార్బన్ డయాక్సైడ్ ను పీల్చుకుంటం . చల్లటి నీడ ఇస్తాం. మా వల్లనే వర్షాలు కురుస్తాయి. మా కలపతో మీ ఇంట్లో ఎన్నో రకాల సామాగ్రిగా ఉపయోగపడతాము. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి, పర్యావరణానికి ఎంత దోహదం చేస్తాం. ఇలా చెప్పుకుంటూపోతే ఇంకా ఎంతో ఉంది. దయచేసి మమ్మల్ని అర్థం చేసుకోండి. మా ప్రాణాలుతీయొద్దు. మమ్ముల పెంచండి. మిమ్ముల కాపాడగలం "అని ఎంతో దీనంగా ఆ చెట్టు వేడుకొంది". ఆ చెట్టు యొక్క ఆత్మ త్యాగాన్ని అందరూ అర్థం చేసుకున్నారు. చెట్లే ప్రగతికి మెట్లు.. చెట్లు లేనిదే మానవ జాతికి బతుకే లేదు. చెట్లను కాపాడుకుందాం. మరిన్ని మొక్కలు నాటుదాం. " అని అందరు శపథం చేశారు.

ఇదండీ..! చెట్ల యొక్క ఆత్మ త్యాగం.

-కోమటి రెడ్డి బుచ్చిరెడ్డి.
సెల్ :9441561655

# క్యాసినో కేసులో తలసాని పిఎ అశోక్ విచారణ

## వివరాలను ఆరా తీసిన ఇడి

హైదరాబాద్,డిసెంబర్12(ప్రజామంటలు): చీకోటి ప్రవీణ్ క్యాసినో కేసులో మంత్రి తలసాని పర్సనల్ సెక్రటరీ అశోక్ ఈడీ విచా రణకు హాజరయ్యారు. ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరైన అశోక్ ను.. క్యాసినో కు సంబంధించిన వివరాలపై ఈడీ అధికారులు ప్రశ్నించారు. క్యాసినో కేసులో ఇప్పటికే తలసాని బ్రదర్స్ మహేష్ యాదవ్, ధర్మేంధర్ యాదవ్ లను ఈడీ




విచారించింది. క్యాసినో దందాలో మనీలాండరింగ్ పై అశోక్ ఈడీ సుదీర్ఘంగా ఈడీ అధికారులు విచారించారు. కాగా ఈ కేసులో ఇప్పటికే చీకోటి ప్రవీణ్ ను ఈడీ పలుమార్లు విచారించిన విషయం తెలిసిందే. ప్రవీణ్ ఇంట్లో, కార్యాలయాల్లో కూడా ఈడీ సోదాలు చేసింది. మరోవైపు ప్రముఖ సినీ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ కార్యాలయాల్లో ఐటీ సోదాలు జరుగుతు న్నాయి. సోమవారం ఉదయం నుంచి15 చోట్ల సోదాలు కొనసాగుతున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ పుష్ప, శ్రీమంతుడు, సర్కార్ వారి పాట ,రంగస్థలం, జనతా గ్యారేజ్ మూవీతో పాటు పలు సినిమాలు నిర్మించారు. గతేడాది పుష్ప అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. చిరంజీవి వాల్తేరు వీరయ్య, బాలకృష్ణ వీర సింహారెడ్డి సినిమాలు సంక్రాంతికి రిలీజ్ కానున్నాయి. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా ఉస్తాద్ మూవీని మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. ఇటీవలే సినిమా షూటింగ్ ను ప్రారంభించారు.

# మైత్రీమూవీ మేకర్స్ కార్యాలయాల్లో ఐటి సోదాలు

హైదరాబాద్,డిసెంబర్12(ప్రజామంటలు): ప్రముఖ సినీ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ కార్యాలయాల్లో ఐటీ సోదాలు జరుగుతున్నాయి. ఇవాళ ఉదయం నుంచి15 చోట్ల సోదాలు





కొనసాగుతున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ పుష్ప, శ్రీమంతుడు, సర్కార్ వారి పాట ,రంగస్థలం, జనతా గ్యారేజ్ మూవీతో పాటు పలు సినిమాలు నిర్మించారు. గతేడాది పుష్ప అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది.చిరంజీవి వాల్తేరు వీరయ్య, బాలకృష్ణ వీర సింహారెడ్డి సినిమాలు సంక్రాంతికి రిలీజ్ కానున్నాయి. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా ఉస్తాద్ మూవీని మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. ఇటీవలే సినిమా షూటింగ్ ను ప్రారంభించారు.

# కెసిఆర్ మాటలే తప్ప చేతలు శూన్యం

## మాజి ఎంపి బూర నర్సయ్యగౌడ్ ఎద్దేవా

హైదరాబాద్,డిసెంబర్12(ప్రజామంటలు): సీఎం కేసీఆర్ మాటలు ఢిల్లీ దాటుతాయని.. కానీ చేతలు మాత్రం ప్రగతి భవన్



దాటవని మాజీ ఎంపీ, బీజేపీ నేత బూర నర్సయ్యగౌడ్ అన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీలు మొత్తం అబద్దాలు, మోసాలేనని చెప్పారు. తెలంగాణ మోడల్ అంటే అహంకారం, అప్పు, అవినీతి అని తెలిపారు. కేసీఆర్‌ను దగ్గర నుంచి చూసిన వ్యక్తిగా చెప్తున్నానని. తెలంగాణలో గడీల పాలన నడుస్తుందని వెల్లడించారు. బంగారు తెలంగాణ అప్పుల మయంగా మారిందని బూర నర్సయ్యగౌడ్ తెలిపారు.

హుజూర్ నగర్ పరిస్థితి చూస్తే అర్థం అవుతుందన్నారు. మున్సిపల్ ఆస్తులను తాకట్టు పెట్టి ఇక్కడ అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. కేసీఆర్ ఇంటికి కేజీ బంగారం పంచినా ఆయన్ను ఎవరూ నమ్మరని తెలిపారు. తెలంగాణ కోసం టీఆర్ఎస్ చేరి క్రియా శీలకంగా పనిచేశానని..కానీ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష కేవలం నలుగురికి మాత్రమే అన్నట్లు వ్యవరించారని చెప్పారు. అందుకే బాధతో బీజేపీలో చేరినట్లు వెల్లడించారు. వైఎస్ షర్మిల పార్టీ పెట్టడాన్ని చూసి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ పెట్టాడని ఎద్దేవా చేశారు

# బీడీ కార్మకులతో బండి భేటీ

## సమస్యలు పరిష్కరిస్తామని హామీ

జగిత్యాల,డిసెంబర్12(ప్రజామంటలు): ప్రజా సంగ్రామ పాద యాత్రలో భాగంగా చెల్గల్ గ్రామంలోని బీడీ ఫ్యాక్టరీని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సందర్శించారు. బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని బండి సంజయ్ హామీ ఇచ్చారు.

జగిత్యాల జిల్లా చల్గల్ గ్రామం నుంచి బండి సంజయ్ ఇవాళ పాదయాత్ర ప్రారంభించారు. ఇవాళ 18 కిలోమీటర్ల మేర నడవనున్నారు. జగిత్యాల టౌన్, ధరూర్, రాజారం, తారక రామ్ నగర్, నూకపల్లె, మల్యాల క్రాస్ రోడ్స్, ముత్యంపేట్ మీదుగా కొండగట్టు వరకు పాదయాత్ర.



# నాగోబా ఆలయ పునరుద్దరణ

## ఘనంగా పునఃప్రారంభ ఉత్సవాలు

## 18 వరకు ఉత్సవాల నిర్వహణ

ఆదిలాబాద్,డిసెంబర్12(ప్రజామంటలు):ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో నాగోబా ఆలయం పున:ప్రారంభోత్సవ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇవాల్టి నుండి ఈనెల 18 వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా మెస్రం వంశస్తులు సాంప్రదాయ పూజలు నిర్వహించ నున్నారు. 18న నాగోబా విగ్రహం పున:ప్రతిష్ట కార్యక్రమం జరగనుంది. మొత్తం ఏడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో ప్రతి రోజూ రాత్రి 7 నుంచి 9 గంటల వరకు ఆధ్మాత్మిక ప్రవచనాలు, భజన వంటి పూజా కార్యక్రమాలు జరుగుతాయి. కేస్లాపూర్‌లో మెస్రం వంశీయులు తమ సొంత నిధులతో నూతన నాగోబా ఆలయాన్ని నిర్మించారు. 2018లో ఈ ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించారు. నాగోబా జాతరతో పాటు ఆలయ విశిష్టత, చరిత్రను భావితరాలకు అందించాలన్న లక్ష్యంతో మెస్రం వంశస్తులు తమ సొంత డబ్బులతో కొత్త నాగోబా ఆలయ నిర్మాణాన్ని మొదలు పెట్టారు. పెద్ద మొత్తంలో విరాళాలు సేకరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మెస్రం వంశీయులు నివాసం ఉండే ఊరురా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి విరాళాలు సేకరించారు. 2 వేల మెస్రం వంశీయుల కుటుంబాల ద్వారా విరాళాలు సేకరించారు. దాదాపు రూ. 5కోట్లతో నాగోబా ఆలయంతో పాటు సతీ దేవత ఆలయాల నిర్మాణాలను పూర్తి చేశారు. నూతన నాగోబా ఆలయాన్ని గ్రానైట్ రాయితో నిర్మించారు. కర్నూల్ జిల్లా ఆళ్లగడ్డ నుంచి ప్రత్యేక గ్రానైట్ రాయిని తెప్పించారు. ఆలయ



స్తంభాలపై నాగోబా దేవతకు సంబంధించిన వివిధ రకాల శిల్పాలను చెక్కించారు. అటు నూతన నాగోబా ఆలయం శిల్ప కళ సౌందర్యంతో కొత్తకళను సంతరించుకుంది. వేల సంవత్సరాల క్రితం మెస్రం వంశీయులు చిన్నగుడిసెలో నాగోబా దేవత కు పుష్య మాసంలో మహా పూజలు నిర్వహించే వారు. 1956లో తొలిసారిగా చిన్న గుడిని నిర్మించి నాగోబా జాతర ఉత్సవాలు జరిపారు. ఆ తర్వాత మెస్రం వంశీయుల విన్నపం మేరకు ఉమ్మడి రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న జీ.నగేశ్ అప్పట్లో రూ.3.80 లక్షలతో రెండోసారి నాగోబా ఆలయంతో పాటు గర్భగుడి, సతీదేవత గుడి, ఆలయ మండపాన్ని నిర్మించారు. అప్పటి నుంచి మెస్రం వంశీయులు అదే ఆలయంలో నాగోబా జాతరను నిర్వహించారు. అయితే ప్రతీ ఏడాది నాగోబా జాతరకు వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో మెస్రం వంశీయులు నూతన నాగోబా ఆలయాన్ని నిర్మించాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే విరాళాలు సేకరించి..విశాల ఆలయాన్ని నిర్మించారు.




# భవిష్యత్ తరం కోసం మొక్కలు నాటాలి

## ఆక్సిన్ కొనుక్కునే దుస్థితి రాకుండా చూడాలి

## మంత్రి జగదీశ్ రెడ్డి పిలుపు

నల్లగొండ,డిసెంబర్12(ప్రజామంటలు): తెలంగాణలో సీఎం కేసీఆర్ లేకుంటే చెట్లు లేక పర్యావరణం దెబ్బతినేదని మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. హరితహారంతో ఎంతో విజయం సాధించామని అన్నారు. లక్ష మొక్కల మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ రోడ్డులో మంత్రి జగదీష్ రెడ్డి మొక్కలు నాటారు. కొన్ని దేశాల్లో ఆక్సిజన్ కొనుక్కుంటున్నారని చెప్పారు. భారతదేశంలోనూ ఆక్సిజన్ కొనుక్కునే పరిస్థితులు వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మంచి నీళ్లు కొనుక్కుని తాగుతున్నామన్న ఆయన.. సీఎం కేసీఆర్ తెలంగాణలో లేకుంటే చెట్లు లేక పర్యావరణం దెబ్బతినేదని చెప్పారు. 100 శాతం ఆక్సిజన్ పీల్చుకోవాలంటే ప్రతి మనిషి ఆరు మొక్కలు నాటాలని మంత్రి జగదీష్ రెడ్డి పిలుపునిచ్చారు. కొన్ని విదేశాల్లో ఒక్క మనిషి ఆరు వేల మొక్కలు నాటిన సంఘటనలూ ఉన్నాయని తెలిపారు. కొన్ని దేశాల్లో మొక్కలు ఖచ్చితంగా నాటితేనే వివాహాలు చేసుకోవాలి, పిల్లల కోసం సైతం నిబంధనలు ఉన్నాయని చెప్పారు. మొక్కలు నాటి, వాటిని సంరక్షించుకుని భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం ఇవ్వాలని కోరారు. నల్గొండ పట్టణంలో ఇప్పటికే 15 లక్షలకుపైగా మొక్కలు నాటారని చెప్పారు. భారత దేశంలోనూ ఆక్సిజన్ కొనుక్కునే పరిస్థితులు



రాకుండా జాగ్రత్త పడాల్సిఉందన్నారు. ప్రస్తుతం మంచి నీళ్లు కొనుక్కుని తాగుతున్నామని, సిఎం కెసిఆర్ తెలంగాణలో లేకుంటే చెట్లు లేక పర్యావరణం దెబ్బతినేదన్నారు. 100 శాతం ఆక్సిజన్ పీల్చు కోవాలంటే ప్రతీ మనిషి ఆరు మొక్కలు నాటాలని సూచించారు. కొన్ని విదేశాల్లో మనిషికీ ఆరు వేల మొక్కలు నాటబద్ధాయన్నారు. కొన్ని దేశాల్లో మొక్కలు ఖచ్చితంగా నాటితేనే వివాహాలు, పిల్లల కోసం నిబంధనలు ఉన్నాయని చెప్పారు. మొక్కలు నాటి సంరక్షించుకుని భవిష్యత్ తరాలకు ఆరోగ్య కరమైన వాతావరణం ఇవ్వాలన్నారు. మొత్తం నల్గొండ పట్టణంలో ఇప్పటికే 15 లక్షలకు పైగా మొక్కలు నాటామన్నారు.

# ఆస్పత్రి నుంచి షర్మిల డిశ్చార్జ్

## విశ్రాంతి తీసుకోవాలన్న వైద్యులు

హైదరాబాద్,డిసెంబర్12(ప్రజామంటలు): వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల..జూబ్లీహిల్స్ అపోలో హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయ్యారు. ఆస్పత్రి నుంచి నేరుగా ఆమె లోటస్ పాండ్‌కు వెళ్లారు. వైద్యుల సూచనల మేరకు షర్మిల విశ్రాంతి తీసుకుంటున్నారు. తాము తలపెట్టిన ప్రజా ప్రస్థానం పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ షర్మిల దీక్ష చేపట్టిన సంగతి తెలిసిందే. దీక్షను శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత పోలీసులు భగ్నం చేశారు. ఆమె ఆరోగ్యం క్షీణించడంతో జూబ్లీహిల్స్ అపోలో హాస్పిటల్ కు తరలించారు. షర్మిలను ఆమె తల్లి విజయమ్మ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లు హెల్త్ బులిటెన్ విడుదల చేశారు.లో బీపీ, బలహీనత, మత్తు ఉండటంతో అడ్మిట్ అయ్యారని, డీహైడ్రేషన్, ఆర్థోస్టాటిక్ హైపోటెన్షన్ ఉందని డాక్టర్లు తెలిపారు. రెండు మూడు వారాలు షర్మిలకు విశ్రాంతి అవసరమని చెప్పారు. ఉదయించే సూర్యుడిని ఎవరూ ఆపలేరని షర్మిల అన్నారు. వైఎస్సార్ సంక్షేమ పాలన కోసమే వైఎస్సార్ టీపీని ఏర్పాటు చేశామని చెప్పారు. పాదయాత్రకు హైకోర్టు పర్మిషన్ ఇచ్చినా పోలీసుల భుజానగన్ పెట్టి



పాదయా త్రను టర్గట్ చేసి, పర్మిషన్ ఇవ్వకుండా చేశారని మండిపడ్డారు. కోర్టు ఆదేశాలంటే కేసీఆర్‌కు గౌరవం లేదన్నారు. తనను బంధించడం కేసీఆర్ తరం కాదని హెచ్చరించారు.

# ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి వేగం కావాలి

## అధికారులతో సమీక్షలో మంత్రి సత్యవతి

మహబూబాబాద్,డిసెంబర్12(ప్రజామంటలు):ఏజెన్సీ ప్రాంతాల్లో చేపడు తున్న అభివృద్ధి పనులు వేగవంతంగా చేపట్టాలని రాష్ట్ర గిరిజన సంక్షేమం, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమం, ధాన్యం కొనుగోళ్లు, డబుల్ బెడ్రూం ఇండ్లు, పోడు పట్టాలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ శశాంక అధ్యక్షతన సమీక్షించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీ తండాలలో డ్రైనేజీలు, రోడ్లకు ప్రతిపాదనలు పంపాలన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని 3 కోట్ల జంక్షన్, జ్యోతిరావు



పూలే, వైఎస్సార్ జంక్షన్లను అభివృద్ధి పరచాలన్నారు. రూ. 42.60 కోట్లతో మంజూరైన డోర్నకల్ రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలన్నారు. మంజూరు కాని రోడ్ల వివరాలు ఇవ్వాలని, తక్షణమే మంజూరు చేయిస్తామన్నారు. ఇల్లందు నుంచి పాకాల వెళ్లే రహదారిలో బ్రిడ్జి నిర్మాణాలు త్వరగా చేపట్టాలన్నారు. అదేవిధంగా కురవి నుండి జంగిలిగొండ, గార్ల రాంపూర్ బ్రిడ్జి, భూపతిపేట నుండి కొత్తగూడ వెళ్లే రహదారిలో మంజూరైన బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలన్నారు. రైతాంగాన్ని వాణిజ్య పంటలపై సాగు చేపట్టే విధంగా ప్రోత్సహించాలని అధికారులకు సత్యవతి రాథోడ్ సూచించారు. మహబూబాబాద్ అర్బన్, పెనుగొండ డబుల్ బెడ్రూం ఇండ్లను నెలాఖరులోగా పూర్తి చేయాలని మంత్రి సత్యవతి రాథోడ్ ఆదేశించారు.

# జిల్లాలో మరోమారు పులి కలకలం

## బైక్‌పై వెళుతున్న యువకుడిపై పంజా

కాగజ్‌నగర్,డిసెంబర్12(వెలుతురు): జిల్లాఓ మరోమారు పులి జాడ ఆందోళన కలిగిస్తోంది. బయటకు వెళ్లాలంటేను భయపడుతున్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ నుంచి వాంఖిడి వెళ్లే మార్గంలోని అంకుసాపుర్ సమీపంలో ఆదివారం మోటార్ సైకిల్ మీద వెళ్తున్న ఓ యువకుడిపై పులి దాడి చేసింది. శరీరానికి పంజా కొస తాకడంతో బండి స్కిడ్ అయి రోడ్డు మీద జారుకుంటూ వెళ్లి గాయపడ్డాడు. అతడి అరుపులతో పులి అడవిలోకి పారిపోయింది. కాగజ్ నగర్‌లోని ఇర్ఫాన్ కాలనీకి చెందిన మహ్మద్ తాహెర్ ఎలక్ట్రీషియన్. పనికోసం వాంకిడి మండలానికి వెళ్లి అక్కడి నుంచి కాగజ్ నగర్‌కు అంకుశాపూర్ రూట్ లో వస్తున్నాడు. మధ్యాహ్నం



ఒకటిన్నరకు అంకుశాపూర్ దాటి వచ్చిన తర్వాత రోడ్డు మీద మూల మలుపు దగ్గరకు చేరుకున్న టైంలో ఒక్కసారిగా పెద్దపులి బైక్‌కు అడ్డువచ్చి దాడి చేసింది. పంజాతో కొట్టగా అది తాహెర్‌కాలికి తాకింది. దీంతో టూవీలర్ స్కిడ్‌అయి పెద్దపులిని ఈడ్చుకుంటూ కొద్దిదూరం వరకు వెళ్లింది. ఈ క్రమంలో పెద్దపెట్టున అరవగా వేరే వైపుకు దూకి వెళ్లిపోయింది. పులి దాడిలో కాలికి గాయం కాగా, బైక్ మీద నుంచి కింద పడడంతో భుజానికి, వీపుపై, కాలికి, చేతులకు గాయాలయ్యాయని తాహెర్ చెప్పాడు. వెనుక వచ్చిన బైక్ మీద లిఫ్ట్ అడిగి కాగ జ్ నగర్ కు వచ్చి హాస్పిటల్ లో చేరినట్టు చెప్పాడు. ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించగా సిబ్బంది స్పాట్ కు వెళ్లి పరిశీలించారు. కాగ జ్ నగర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శివ కుమార్ మాట్లాడుతూ పులి అడ్డువచ్చింది నిజమేనని, అది పులి తిరిగే ప్రాంతమేనని అటువైపు వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# అట్టహాసంగా టై గ్లోబల్ సమ్మిట్

## దేశ, విదేశాల నుంచి తరలొచ్చిన వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులు

## కిక్కిరిసిన హెచ్ఐసీసీ ప్రాంగణం..

## హైదరాబాద్ ఖ్యాతిని కొనియాడిన వక్తలు

సిటీబ్యూరో, డిసెంబర్ 12(ప్రజామంటలు): ప్రతిష్ఠాత్మకమైన టై గ్లోబల్ సమ్మిట్ అట్టహాసంగా ప్రారంభమైంది. సోమవారం సాయంత్రం హైదరాబాద్ వేదికగా హెచ్ఐసీసీలో ప్రారంభమైన ఈ సదస్సులో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ది ఇండస్ ఎంటర్‌ప్రెన్యూర్స్(టీఐఈ) 46 చాప్టర్లు, 700 మందికి పైగా సభ్యులు హాజరయ్యారు. మొదటి రోజు విజయవంతమైన స్టార్టప్‌ల




వ్యవస్థాపకులు, మార్గదర్శకులు, వెంచర్ క్యాపిటలిస్టులతో నెట్‌వర్క్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త వ్యాపార ఆలోచనలు, వాటికి అవసరమైన నిధులను సమకూర్చుకునే అవకాశాలను పరస్పరం వారు పంచుకున్నారు. బిజినెస్ కెరియర్‌లోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైనది టై గ్లోబల్ సదస్సు అని.. వ్యాపార విస్తరణకు ఇది చక్కటి వేదిక అని సమ్మిట్‌కు వచ్చిన వ్యాపారవేత్తలు కొనియాడారు. అంతేకాక దేశంలో స్టార్టప్ వ్యవస్థను వేగవంతం చేయడంలో టీ హబ్ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నదన్నారు. మరోవైపు 13, 14 తేదీల్లో వివిధ అంశాలపై చర్చలు, నెట్‌వర్క్ మీటింగ్‌లను నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

ప్రత్యేక స్టాళ్లు..

టై గ్లోబల్ సమ్మిట్‌లో ప్రత్యేకంగా స్టాళ్లను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా నెట్ వర్క్, హెల్త్‌టెక్, అగ్రిటెక్, ఎడ్యుటెక్, మెడిటెక్, ఫిన్‌టెక్‌లు స్టాళ్లను ఏర్పాటు చేశాయి. అంతేకాక గేమింగ్, ఎలక్ట్రిక్ వాహనాలకు అత్యాధునిక టెక్నాలజీని అందించే స్టార్టప్‌లు తమ వస్తువులను ప్రదర్శనకు పెట్టాయి.

## కళ్యాణలక్ష్మీ షాది ముబారక్
# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సైదాపూర్ డిసెంబర్ 12 (ప్రజామంటలు):** సైదాపూర్ మండలానికి చెందిన వివిధ గ్రామాలకు చెందిన 31 లబ్ధిదారులకు 31 లక్షల మూడు వేల 596 రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్ లను.షాది ముబారక్ చెక్ లను ఎంఎల్ఏ వొడితెల సతీష్



కుమార్. పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితెల సతీశ్ బాబు సిఫారసు మేరకు మంజూరు అయిన14 గ్రామాలకు చెందిన 26 గురు లబ్దిదారులకు 9,67,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను హుస్నాబాద్ శాసనసభ సభ్యులు అభివృద్ధి ప్రదాత వొడీ తెల సతీశ్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వే. సై దాపూర్ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పేరాల గోపాల్ రావు, చిగురు మామిడి జెడ్పీటీసీ గికురు రవీందర్ బిఆర్ఎస్ మండలపార్టీ అద్యక్షుడు సోమారపు రాజయ్య, వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్ రెడ్డి, ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు కొత్త తిరుపతి రెడ్డి, బిల్ల వెంకట్ రెడ్డి, రైతు బంధు అద్యక్షులు రావుల రవీందర్ రెడ్డి, రైతు బంధు జిల్లా సభ్యులు చెలమల్ల రాజేశ్వర్ రెడ్డి, సర్పంచ్ లు పాల్గొన్నారు.



బహుజన్ సమాజ్ పార్టీ గ్రీవెన్స్ లో పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య కు వినతి పత్రం అందజేత. పాల్గొన్న జనగామ నియోజకవర్గ ఇన్చార్జి జేరిపోతుల కుమార్, జిల్లా ఇన్చార్జి నీర్మాల రత్నం, ఉపాధ్యక్షులు బక్క మారయ్య, ఇరుగు మహేందర్, మడిపడిగ చంద్రశేఖర్, పట్టణ ఇన్చార్జి రోడ్డ సుధాకర్, గూడూరు రాజు, గౌరగళ్ళ యాకయ్య, గడ్డం పవన్

## ఎల్లంలలో ఘనంగా
# డా. బి.ఆర్. అంబేడ్కర్ సమాలోచన సభ

**జనగామ డిసెంబర్ 12 (ప్రజామంటలు):** జనగామ జిల్లా ఎల్లంల గ్రామంలో డా. అంబేద్కర్ సమాలోచన కార్యమానికి బక్క కృష్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏ.డి.ఈ, టీఎస్ ఎన్పిడిసిఎల్, ఎస్సి, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ –



202/2010, కంపెనీ జనరల్ సెక్రటరీ బక్క దానయ్య పాల్గొని మాట్లాడుతూ.... డా. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని తెలుసుకొని, ఉన్నత విద్యను అభ్యసించి వివిధ రంగాలలో స్థిరపడాలన్నారు. చదువు వల్లనే సమాజంలోని అసమానతలను రూపు మాపుతుందని, ప్రతి ఒక్కరు చదవాలి, చదువు వల్లనే పేద కుటుంబాలు ఎదుగుతాయన్నారు. విశ్వ విఖ్యాత ప్రపంచ మేధావి భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ మార్గంలో నడవాలని కోరారు.విశిష్ట అతిథులుగా గ్రామ సర్పంచ్ ఎర్ర సుజాత,అడ్వకేట్ జంజాల అభిషేక్ జోషి, బిఎస్పీ జనగామ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బక్క మారయ్య,తెలంగాణ అంబేద్కర్ క్యాబ్ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బక్క సునీల్, అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బక్క నరసింహ, బక్క బాషా,బక్క సురేష్, బక్క రవి, గ్యార శ్రీను, బక్క మల్లేష్, గాదేపాక మధు, జడల రవి, బక్క వినోద్, జడల మహేష్ బక్క కెరీ, కంతి లక్ష్మణ్, ఎర్ర శాంసన్, బక్క కిశోర్, బక్క వివేక్, బోనోస్ అంజయ్య, ప్రదీప్, సంపత్, అంజయ్య, కమలాకర్ విద్యాసాగర్ పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులకు
# డబుల్ బెడ్ రూమ్ ఇప్పించాలి

**దళిత జర్నలిస్టులకు దళిత బంధు ఇవ్వాలి**

**ఎమ్మెల్యేకు జర్నలిస్టుల వినతి**

**సైదాపూర్ డిసెంబర్ 12 (ప్రజామంటలు):** ఉద్యమ తెలంగాణ ప్రతినిధి సైదాపూర్ కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలో వర్కింగ్ జర్నలిస్టులుగా పని చేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు నివేశ స్థలాలతో పాటు డబుల్ బెడ్



రూములు ఇప్పించాలని, మండలంలో పనిచేస్తున్న దళిత వర్కింగ్ జర్నలిస్టులకు దళిత బంధు ఇప్పించాలని కోరుతూ సోమవారం హుస్నాబాద్ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రం తీసుకొని ఎమ్మెల్యే జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత బంధు ఇచ్చేందుకు ప్రభుత్వం సుముఖంగానే ఉందని జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చిన వారిలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ పాత్రికేయులు నమిండ్ల రాజేశ్వరరావు, మొలుగురి తిరుపతి, కండే కరుణాకర్, రుద్రారపు సంతోష్, జక్కోజు బిక్షపతి, పర్శ చంద్రమౌళి, సంఘాల వినయ్ కుమార్, తిప్పారపు రఘుపతి, కానుగంటి బిక్షపతి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య విగ్రహం
# ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

**లింగాల ఘనపురం డిసెంబర్ 12 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింఘాల ఘనపురం మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహం ధ్వంసమైన విషయాన్ని తెలుసుకున్న కురుమ నాయకులు సోమవారం దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని లింగాల ఘనపురం కురుమ సంఘం కులస్తులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కార్యదర్శి మీస సత్యనారాయణ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య విగ్రహం చేతి ధ్వంసంన్ని రాష్ట్ర నాయకత్వం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. విస్నూర్ దొరల ఘడీలను బద్దలు కొట్టిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహ ధ్వంసం ఎవరైనా అపరిచితులు కావాలనే ధ్వంసం చేస్తే మాత్రం



కురుమలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఇప్పుడిప్పుడే కురుమలు రాజకీయంగా వృద్ధిలోకి వస్తున్నారని, వారిని అనగదొక్కే ప్రయత్నం చేస్తే కురుమల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల ఘనపురం కురుమ సంఘం అధ్యక్షుడు కర్రె కృష్ణ, కుల పెద్ద కేమిడి నర్సయ్య, జిల్లా కమిటీ సభ్యులు గవ్వల మల్లయ్య,కర్రె వీరస్వామి, పెంబర్తి కురుమ సంఘం మాజీ అధ్యక్షుడు బంద్రు సిద్దులు, కురుమ యువ చైతన్య సమితి జనగామ జిల్లా ఇంచార్జ్ మేకల ఐల మల్లయ్య, బండ ఐలమల్లయ్య, బండ వీరస్వామి, బాల్దె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కట్టించిన ఇండ్లు చూపించాలి

**మల్లాపూర్ డిసెంబర్ 12 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో బీజేపీ సోషల్ మీడియా జగిత్యాల జిల్లా కమిటీ మెంబర్ గోల్కొండ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. బండి సంజయ్ మీద తెరాస నాయకులు చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండించారు తెరాస ప్రభుత్వం మొగిలిపేట గ్రామంలో 30 డబుల్ బెడ్రూం ఇల్లులని నిర్మించిందని దొంగ మాటలు మాట్లాడుతున్నారు. 30 కాదు ఒక్కటి చూపించిన బీజేపీ పార్టీకి, పార్టీ బాధ్యతలకు రాజీనామా చేసి తెరాస ఎమ్మెల్యే కి పాలాభిషేకం చేస్తానని నిరుపించకపోతే తెరాస నాయకులు పార్టీకి, వారి మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వస్తే



చూపిస్తా అనే మండల అధ్యక్షుని మాటలకి కట్టుబడివున్నం అని వారు వచ్చి కట్టించిన ఇండ్లు చూపించాలని లేదంటే ఎమ్మెల్యే ని బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మొగిలిపేట బండిరేవు గంగా పేరు చెప్పుకొని రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఎమ్మెల్యే గోదావరి ఉద్రుత వలన పంట భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకపోగా కనీసం పరామర్శించడానికి కూడా రాలేని అసమర్థ ఎమ్మెల్యే అని తక్షణమే వారికి నష్టపరిహారం చెల్లించాలని లేకపోతే నష్టపోయిన రైతుల సమక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఇట్టి కార్యక్రమంలో మల్లాపూర్ మండల ఉపాధ్యక్షులు మోకు రాజేందర్ నాయకులు బంటు మారుతి, మోకు సంజీవ్, అంకతి భీమన్న, రమేష్, అన్నారపు పోచయ్య, రానవేని లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

# వీర తెలంగాణ సాయుధ పోరాటస్ఫూర్తితో ఉద్యమించాలి

**లింగాలఘనపురం డిసెంబర్ 12 (ప్రజామంటలు):** వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో పేదలు ఇళ్ల స్థలాల కోసం ఐక్యంగా పోరాటం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ అన్నారు. జనగామ జిల్లా లింగాల గణపురం మండలం నెల్లుట్ల/పటేల్ గూడెం గ్రామంలో ప్రభుత్వ భూమి అడ్డదారిన కొంతమంది ఆక్రమించుకుంటుంటే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గుర్తించారు. 7వ రోజు కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్ అధ్యక్షత వహించగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ తరపున సంపూర్ణ మద్దతు తెలియజేసి మాట్లాడుతూ....భూమి కోసం భుక్తి కోసం పెట్టి జాతర విముక్తి కోసం తెలంగాణ పోరాట పురిటిగడ్డ జనగామ ప్రాంతమని ఈ ప్రాంతంలో ధరలను జాగిదారులను జమీందారులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర ఉన్నదని 10 లక్షలు ఎకరాలు భూమి పేదలకు పంచడంతో



పాటు మూడువేల గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటులో క్రియాశీల పాత్ర ఉన్నదని, అలాంటి ఈ ప్రాంతంలో గత వారం రోజులుగా అట్టి భూమిలో చుట్టుపక్కల నివసిస్తున్న పేద ప్రజలను సమీకరించి పోరాటం చేస్తున్నప్పటికీ అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎలాంటి చలనం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మత్స్యకారులు, మత్స కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగల రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాపురం మహేందర్, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు గడ్డం యాదగిరి, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పయ్యావుల బిక్షపతి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుడిసెల రాములు, నల్ల లక్ష్మయ్య, నల్ల వెంకటయ్య, రమేష్, గుడిసె వాసులు పాల్గొన్నారు.

# వరి నారుమడిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**వ్యవసాయ విస్తారణ అధికారి**
**పోద్దుటూరు సతీష్ రెడ్డి**

**హుజూరాబాద్ డిసెంబర్ 12 (ప్రజామంటలు):** యాసంగిలో వరి సాగు రైతులు నారుమడిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని హుజురాబాద్ వ్యవసాయ విస్తరణాధికారి పొద్దుటూరి సతీష్ రెడ్డి తెలిపారు. రాంపూర్ లో ముద్రబోయిన గాలయ్య పొలము నారుమడిలో సలహాలు సూచనలు తెలిపారు. వరి నారు దశలో తక్కువ ఉష్ణోగ్రతల కారణంగా ఆకులు పసుపు రంగులోకి మారుతన్నాయని నారు దశలో చలి సమస్య అధిగమించడానికి రాత్రి వేళల్లో నీరు తీసి, ఉదయాన్నే కొత్త నీరు పెట్టాలని అన్నారు. చలి సమస్య ఉన్న ప్రాంతాల్లో 500 మీటర్ల చదరపు వరి నారుమడిలో 10 కిలోల భాస్వరం ఎరువులను రెట్టింపుగా వేయాలి. ఒక లీటర్ నీటికి 10 గ్రాముల 19:19:19 ని కలిపి పై పాటుగా పిచికారీ చేయాలి. కాండం తొలుచు రెక్కల పురుగులు ఎక్కువగా నారుమడిలో ఎగురుతూ కనబడుతున్నాయి. పసుపు గోధుమ వర్ణంలో ఉన్న రెక్కల పురుగులు ఆకు కోసలపై ఉదయపు వేళలో కనబడును. గుడ్ల సముదాయం ఆకులపైన, కాండముపైన కనబడును. గుడ్ల నుండి వచ్చిన పురుగులు కాండములోనికి ప్రవేశించి గుజ్జుని తినటం వలన మెవ్వులు ఎండిపోతుంది. ఎండిన మెవ్వులు సులువుగా ఉడివస్తాయి. పూత దశలో ఈ పురుగు



ఆశించిన యెడల కంకి మొత్తం తెల్లగా అయిపోవును. నారుమడిలో ఈ రెక్కల పురుగుల నివారణకు వేపకషాయం నూనెను వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి. నారు పికడానికి 5 రోజుల ముందు ఒక ఎకరాకు సరిపడే నారుమడిలో కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలు ఒక కిలో చల్లితే 25 నుండి 30 రోజుల వరకు ప్రధాన మడిలో పురుగులను నివారించవచ్చు.

# భూ తగాద విషయంలో మహిళపై దాడి

**భీమదేవరపల్లి డిసెంబర్ 12 (ప్రజామంటలు):** మండలంలోని వంగర గ్రామానికి చెందిన పొన్నాల తిరుపతిరెడ్డికి, పొన్నాల తిరుమలకు మధ్య భూమి రిజిస్ట్రేషన్ విషయంలో తగాదాలు ఉన్నాయి. ఈ విషయంలో పొన్నాల తిరుమలపై పొన్నాల తిరుపతిరెడ్డి ఆయన భార్య అరుణ కర్రలతో బెదిరిస్తూ, ఆ కారణంగా తిడుతూ, చంపుతామని బెదిరిస్తున్నారని పొన్నాల తిరుమల వంగర పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేసింది. తనపై దాడి చేసి కొట్టడం వల్ల కుడి చేయి, కాలు, నడుముకు గాయాలైనట్లు ఫిర్యాదులో పేర్కొంది. వీరిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వంగర ఎస్సైని కోరారు.

# ఎల్ఈడి లైట్స్ ప్రారంభించిన సంపత్ రెడ్డి

**చిల్పూర్ డిసెంబర్ 12 (ప్రజామంటలు):** మండలంలోని రాజవారం గ్రామంలో 12 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన 350 ఎల్ఈడి లైట్స్



ప్రారంభించిన జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ , బిఅర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో చిల్పూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు లింగారెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మారేపల్లి కృష్ణా, శ్యామ్, బత్తుల సూర్యనారాయణ, మల్లయ్య, రంగు రవి, ఎడ్ల శ్రీను, రాజేష్, గంగారాపు రాజు, ప్రమోద్, డిఈ మహేందర్ రెడ్డి, యంపిఓ మధు సూదన్, గ్రామ సెక్రటరీ హైమ మరియు ఇతర నాయకులు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



శాసనసభ పక్ష నేత, టిపిసిసి రాజకీయ వ్యవహారాల కమిటీ (పిఇసి) సభ్యులు, మల్లు భట్టి విక్రమార్కను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, రాష్ట్ర నాయకులు బొజ్జ సమ్మయ్య యాదవ్, జిల్లా కార్యదర్శి రాపోలు రామ్మూర్తి, అల్లం ప్రదీప్ రెడ్డి, జిల్లా నాయకులు కొలిపాక సతీష్, సాదం గట్టయ్య యాదవ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మొహమ్మద్ ఇబ్రహీం పాషా.

# 20 కింటాల పిడిఎస్ రైస్ పట్టివేత

**జనగామ డిసెంబర్ 12 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథ్ పల్లి నుండి కామారెడ్డి కి అశోక్ లేలాండ్ గూడ్స్ వెహికల్ తో పిడిఎస్ రైస్ సప్లై చేస్తున్న ఇద్దరు



వ్యక్తులైన గుగులోత్ అశోక్. వాంకుడోత్ మోహన్ భువనగిరి జిల్లా, పారిపోయిన వ్యక్తి గుగులోతు రాజేందర్ భువనగిరి అను ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి వాహనం సీజ్ చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రఘునాథపల్లి సబ్ ఇన్స్పెక్టర్ వీరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబులు నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో షర్మిలను
# పరామర్శించిన మర్రి శశిధర్ రెడ్డి

**సికింద్రాబాద్ డిసెంబర్ 12 (ప్రజామంటలు):** వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు షర్మిల ను మాజీ మంత్రి మర్రి శశిధర్రెడ్డి పరామర్శించారు. బీజేవైఎం నాయకులు



పురూరవరెడ్డితో కలసి అపోలో ఆసుపత్రికి వెళ్ళిన ఆయన ఈసందర్భంగా షర్మిల ఆరోగ్య పరిస్థితి గురించి అక్కడే ఉన్న షర్మిల తల్లి విజయమ్మ ను అడిగి తెలుసుకున్నారు. పాదయాత్ర, దీక్ష తదితర అంశాలపై మర్రి శశిధర్ రెడ్డి తో మాట్లాడారు. అనంతరం మర్రి మీడియాతో మాట్లాడుతూ...రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలన హిట్లర్ పాలనను తలపిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పాదయాత్ర, దీక్షలు చేయడం తప్పా...అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని, కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎప్పుడెప్పుడు దించుదామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు.

# నేడే డయల్ యువర్ డిపో మేనేజర్

**హుజూరాబాద్ డిసెంబర్ 12 (ప్రజామంటలు):** నేడు డిసెంబర్ 13 మంగళవారం డిపో మేనేజర్ హుజూరాబాద్ కార్యాలయంలో డయల్ యువర్ డియమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డిపో మేనేజర్ పి. అర్పిత తెలిపారు. సలహాలు, సందేహాలు సూచనలు ఇవ్వదలుచున్న ప్రజలు 9959225924 నెంబర్ నందు ఉదయం 11.00 నుండి 12.00 వరకు పై ఫోన్ నందు సంప్రదించగలరని డిపో మేనేజర్ తెలిపారు.

### శ్రీ రేణుకా ఎల్లమ్మ టెంపుల్
## పునర్నిర్మాణానికి మంత్రి హామీ

**సికింద్రాబాద్ డిసెంబర్ 12 (ప్రజామంటలు):** పద్మారావు నగర్ లోని శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారి ఆలయం పునర్నిర్మాణం, అభివృద్ధి కి అన్ని విధాలుగా కృషి చేస్తానని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. పద్మారావు నగర్



కు చెందిన సాయిరాం, హరి, రామకృష్ణ లు సోమవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను వెస్ట్ మారేడ్ పల్లి లోని నివాసంలో పద్మారావు నగర్ బీ.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కలిశారు. తమ కాలనీలోని ఎంతో మహిమ కలిగిన శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయం పునర్నిర్మాణంకు సహకరించాలని మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి తన సొంత నిధులతో ఆలయాన్ని పునర్నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా మంత్రి శ్రీనివాసయాదవ్‌కు సాయిరామ్, హరిచారిలు కృతజ్ఞతలు తెలిపారు.

## అంబులెన్స్‌కు దారి ఇవ్వని ట్రాక్టర్ డ్రైవర్
### కడుపులోనే పసికందు మరణం


**ఎల్కతుర్తి డిసెంబర్ 12 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి గ్రామంలో నిండు గర్భిణి కి ఫిట్స్ రాగా ఆ ఇంటి యజమాని 108 సర్వీస్కు ఫోన్ చేయగా ఐదు నిమిషాలలో అంబులెన్స్ చేరుకున్నది అంబులెన్స్ లో గర్భవతిని ఎక్కించుకొని వెళ్తున్న సమయంలో ట్రాక్టర్ అడ్డుగా ఉన్నది. అంబులెన్స్ సిబ్బంది అడ్డుగా ఉన్న ట్రాక్టర్లు తీయమనగా నేను చేసే పని కనబడత లేదా నీకు నేను పాలు పిండుతున్నాను. ఆగుతే కొద్ది సమయం ఆగమని సిబ్బందిని ఇబ్బంది పెట్టాడు. విధి లేని పరిస్థితిలో అంబులెన్స్ డ్రైవర్ పేషెంట్ యజమాని దగ్గరికి వెళ్లి అక్కడ




ట్రాక్టర్ అడ్డుగా ఉన్నది. తీస్తేనే అంబులెన్స్ వెళ్తాడు అని చెప్పగా పేషెంట్ యజమాని వచ్చి ట్రాక్టర్ ను తీయమనగా పాలు పిండుతున్నాను తీసుకోమని బెదిరించినాడు. అట్టి సమయంలో అంబులెన్స్ డ్రైవర్ ఫోటోలు తీస్తుండగా అంబులెన్స్ డ్రైవర్ అన్న బూతులుగా తిట్టాడు. 45, 50 నిమిషాల పాటు ఆలస్యం అయినందున గర్భవతిని హాస్పిటల్ చేర్చేసరికి 30 నిమిషాల ముందు తీసుకొస్తే పాప ప్రాణాలు కాపాడేవారి మని వైద్య సిబ్బంది తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ బొజ్జ తిరుపతి సన్నాఫ్ గోపాల్ ఇతను చేసిన నిర్వాకానికి పసికందు మరణించింది.

### ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా
## కొంకటి ప్రశాంత్ ఎన్నిక

**చిగురుమామిడి డిసెంబర్ 12 (ప్రజామంటలు):** అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శిగా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన కొంకటి ప్రశాంత్ ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి మహేందర్, బ్రామాండ్లపెల్లి యుగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ లో జరిగిన జిల్లా జనరల్ బాడీ సమావేశంలో కొంకటి ప్రశాంతను సహాయ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందని గతంలో ఏఐఎస్ఎఫ్ లో చిగురుమామిడి మండలం అధ్యక్ష




కార్యదర్శిగా జిల్లా ఉపాధ్యక్షులుగా తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా పనిచేసారని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాడని, ఇటీవల కాలంలో ఏఐఎస్ఎఫ్ నుండి రిలీవ్ అయినందున ఏఐవైఎఫ్ లో పని చేసేందుకు అవకాశం కల్పించినట్లు, భవిష్యత్తులో నిరుద్యోగంపై యువజన సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూనే యువజన సమాఖ్య బలోపేతం కు కృషి చేయాలని మహేందర్, యుగేందర్ సూచించారు. నూతనంగా ఎన్నికైన ప్రశాంత్ మాట్లాడుతూ.... జిల్లా నాయకత్వం నాకు అప్పగించిన బాధ్యతను నెరవేర్చడానికి నిరంతరం నిరుద్యోగ యువతీ యువకుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తానని, మండలంలో నిర్మాణాన్ని పెంచేందుకు కృషి చేస్తానని, నాకు ఈ అవకాశం కల్పించిన జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కొంకటి ప్రశాంత్ తెలిపారు.

## అభయాంజనేయ స్వామికి శిలా రాతి ద్వారం చేయిస్తున్న బాల బుడతలు అయాన్, రుద్ర


**భీమదేవరపల్లి డిసెంబర్ 12 (ప్రజామంటలు):** కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయ అర్చకులు మొగిలిపాలెం రాంబాబు మనుమలు అయాన్ శర్మ, రుద్ర శర్మ పేర్ల మీదుగా కొత్తకొండలో నిర్మిస్తున్న అభయాంజనేయ స్వామి దేవాలయానికి శిలా రాతిద్వారాలు విరాళంగా చేయిస్తున్నారు. ఈ సందర్భంగా



రాంబాబు మాట్లాడుతూ, బోడవెల్లి అన్వేష్ కావ్యల కుమారుడు అయాన్ శర్మ, మొగిలిపాలెం శివకుమార్ ప్రణీతల కుమారుడు రుద్ర పేర్ల మీద విరాళం అందిస్తూ తన వంతుగా సహాయ సహకారాలు అన్నివేళలా అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఆంజనేయస్వామి విశేష పూజలు అందుకొని గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరారు.

### బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను కలిసి
## వినతి పత్రం సమర్పించిన బిసి నాయకులు

**జగిత్యాల డిసెంబర్ 12 (ప్రజామంటలు):** డిసెంబర్ 12న బీజేపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ను ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా వారిని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థుల బోధన రుసుములు వెంటనే విడుదల చేయాలి అని జగిత్యాల జిల్లా బి.సి. సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ అన్నారు. బీసీ విద్యార్థుల రెండు సంవత్సరముల ఫీజులు మరియు బీసీ విద్యార్థులకు రావలసిన పథకాలకి వెంటనే నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఈరోజు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ గారిని కలిసిన బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీ విద్యార్థులు సకాలంలో ఫీజులు స్కాలర్ షిప్ లు అందక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వారికి రావలసిన పెండింగ్ ఫీజులు స్కాలర్ షిప్? లు వెంటనే ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. కావున రాష్ట్ర సర్కారు బీసీ విద్యార్థులకు సకాలంలో పెండింగ్ ఫీజులు మరియు స్కాలర్ షిప్పు వెంటనే విడుదల చేయించాలని బిసి నాయకులు కోరారు. మరియు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను వెంటనే ఏర్పాటు చేయాలని బీసీ లకు అన్ని రంగాల్లో అవకాశం కల్పించి ఆదుకోవాలని బీసీ లలో అన్ని రకాల కులవృత్తుల వారికి వెంటనే బీసీ కార్పోరేషన్ రుణాలను మంజూరు చేయించాలని, రాబోయే శీతాకాలం సమావేశాల్లో బీసీ బిల్లును కేంద్రంలో వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేసినారు. పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50% శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని మరియు చట్టసభల్లో బిసి లకు అన్ని ఉద్యోగాలల్లో అవకాశం కల్పించాలని మరియు దేశంలోని బిసి కులాలకు జణగణన చేపట్టాలని, మరియు పై విషయాల గురించి దేశంలోని ఏ పార్టీ రాజకీయ నాయకులు ఎందుకు ప్రశ్నించడం లేదు, మాట్లాడటం లేదు. బిసి లకు జరుగుతున్న అన్యాయాలపై ఎందుకు నోరు మెదపటం లేదు. ప్రజాస్వామ్యంలో విద్య, ఉద్యోగ, పారిశ్రామిక రంగాల్లో ఎవరి వాటా వారికి ఇవ్వాలని ఎందుకు మాట్లాడటం లేదని, తర్వాత దేశంలోని 58 శాతం బి.సి కులాలకు 70 కోట్ల బి.సి లకు ఎందుకు న్యాయం జరగటం లేదని, మరియు బీసీల సమగ్ర అధ్యయనం తక్షణ అవసరం అని, తెలంగాణ లో 75 శాతం పైగా రిజర్వేషన్లు అవసరం అని, క్రీమీ లేయర్ ఎత్తేయాలని బ్యాక్ లాగ్ పోస్టులు బీసీ లతో నింపాలని వినతులు గురించి




నూతన అధ్యయనంలో భాగం కావాల్సి ఉంది అని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జాజాల రమేష్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జీకూరి శ్రీహరి, బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల పట్టణ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి నాయకులు తిరుపురం శ్రవణ్ కుమార్, సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి గంగారాం, జిల్లా యువజన సంఘం కార్యదర్శి సిరిపురం శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బెగ్లూర్ మల్లన్న బోనాల జాతర
### దర్శించిన మహిళా నేతలు జక్కు శ్రీహర్షిణీ, పుట్ట శైలజ

**మహాదేవపూర్ డిసెంబర్ 12 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బెగ్లూర్ గ్రామంలో శ్రీ మల్లికార్జునస్వామి బోనాల జాతర భక్తి పారవశ్యంతో అంగ రంగ వైభవంగా జరిగింది. మహిళలు నియమ నిష్ఠలతో వండిన బోనం మొక్కును మొక్కవోని భక్తితో ప్రకృతి దేవతలకు సమర్పించారు. మల్లన్న పట్నాలు, లక్ష్మీదేవరల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, బసవన్నల నృత్యాలు, ఢమరుకం, పిల్లనగ్రోవి నాదాలతో జాతర ప్రాంగణం మారుమోగింది. సంతానం కోరుకునే స్త్రీలు అల్లుబండ కు మొక్కులు చెల్లించుకున్నారు. మహిళా నేతలు జక్కు శ్రీహర్షిణీ, పుట్ట శైలజ మల్లన్న కు ఇంటి మొక్కులు చెల్లించారు. నియమ నిష్ఠలతో వండిన బోనం స్వామి వారికి సమర్పిస్తే ప్రతి ఇంట్లో ఆరోగ్యం,ఐశ్వర్యం,సిరి సంపదలు,పాడి పంటలు కలుగుతాయని వ్యవసాయదారుల నమ్మకమని జయశంకర్ భూపాలపల్లి జడ్పీ చైర్ ఫర్సన్ జక్కు శ్రీహర్షిణి అన్నారు. మార్గశిర షష్ఠివారాలు తెలంగాణ ఇంటింటా పెద్ద పండుగ బోనాలు, పాలు బెల్లం పరమన్నాలు,నేతి బెల్లప్పాలు, కాయగూరలతో వండిన కూరలు భుజిస్తారని, మంథని పురపాలక సంఘం చైర్ ఫర్సన్ పుట్ట శైలజ అన్నారు. శైలమ్మ మనసులోని కోరిక మల్లన్న తీర్చాలని అర్చక పూజారులు స్వామి వారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చల్ల పద్మ-ఓదెలు, మాజీ సర్పంచ్ ఆకుల నారాయణ, మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, వ్యవసాయ సహకార సంఘం ఛైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి,



సీనియర్ మండల నాయకులు సుంకె మధు, ఆన్కరి ప్రకాష్, కలగూరి మహేష్, గట్టు స్వామి, మెరుగు శేఖర్,మహిళా నేతలు కేదారి గీత, ఓడేటి స్వప్న, టీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్ఎంఎం జాతీయ కమిటీ సభ్యురాలిగా పల్లెర్ల లలిత

**జనగామ డిసెంబర్ 12 (ప్రజామంటలు):** దళిత శోషణ్ ముక్తి మంచ్ డిఎస్ఎంఎం జాతీయ కమిటీ సభ్యురాలిగా జనగామ పట్టణానికి చెందిన కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత తెలంగాణ రాష్ట్రం నుండి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డిసెంబర్ 3,4,5 తేదీలలో బీహార్ రాష్ట్రం బెగుసరాయిలో జరిగిన డిఎస్ఎంఎం జాతీయ మూడవ మహాసభల్లో నూతన కమిటీ ప్రకటించారు. రాజ్యాంగ రక్షణ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, ఎస్సి ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం దేశవ్యాపితంగా అమలు చేయాలని, ముఖ్యమైన 22 తీర్మానాలను మహాసభ ఆమోదించిందని, భవిష్యత్ లో బీజేపీ అనుసరిస్తున్నదళిత వ్యతిరేక విధానాలపై విశాల ఐక్య ఉద్యమాలను నిరిమించాలని డిఎస్ఎంఎం మహాసభ నిర్ణయించింది. డిఎస్ఎంఎం మహాసభల్లో తనను జాతీయ కమిటీ సభ్యురాలిగా ఎంపిక చేసిన జాతీయ రాష్ట్ర నాయకత్వానికి లలిత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమపై జాతీయ కమిటీ పెట్టిన బాధ్యతను తప్పక అమలు చేస్తానని ఆమె చెప్పారు. జనగామ జిల్లాకు జాతీయ స్థాయి గుర్తింపు నిచ్చిన డిఎస్ఎంఎం జాతీయ అధ్యక్ష కార్యదర్శులు కె. రాధా కృష్ణన్, రామచంద్ర డోమ్, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు జాన్ వెస్లీ టి స్కైలాబ్ బాబు లకు జనగామ జిల్లా కేవిపిఎస్ అధ్యక్ష కార్యదర్శులు తూటి దేవదానం, బొట్ల శేఖర్ లు తెలిపారు.




## జనగామ జిల్లాలో ప్రజావాణి

**జనగామ డిసెంబర్ 12 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలో సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలక్టర్ సి. హెచ్. శివలింగయ్య ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారుల సమక్షంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, తో కలిసి ప్రజావాణి నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖ 38, డిఆర్డిఓ 5, మున్సిపల్ జనగాం మూడు, పోలీస్ నాలుగు, ఎస్సీ కార్పొరేషన్ రెండు, ఇరిగేషన్ 1, డిపిఆర్ఓ ఒకటి, డీఏవో ఒకటి, బిసి వెల్ఫేర్ ఒకటి, మొత్తం కలిపి (61) దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు, ఈ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం శాఖల వారీగా గతంలో పెండింగ్లో ఉన్న దరఖాస్తు వివరాలు అడిగి తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని వారికి సమాధానాలు పంపాలన్నారు. ప్రజావాణికి ప్రతి శాఖ జిల్లా అధికారి తప్పనిసరిగా సమయాభావం పాటించి హాజరు కావాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి ద్వారా వారి సమస్యలు పరిష్కారం కోసం అర్జీలు చేసుకోవచ్చని, ఈ



ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు మధుమోహన్, కృష్ణవేణి, డిఆర్డిఓ జి.రామిరెడ్డి, ఎస్డిసి.రాధిక, సిపిఓ ఇస్మాయిల్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

**తరిగొప్పుల అంకుశాపూర్ గ్రామంలో దీర్ఘకాలిక వ్యాధుల గురించి అవగాహన కల్పించిన సర్పంచ్ ఎం. బుచ్చిరాజు, డాక్టర్ మోసెస్జ్ హెచ్ఎస్ శ్రీని మల్లయ్య, ఎఎన్ఎం లు వి. అన్నపూర్ణ, యం. దేవేంద్ర, ఆశావర్కర్లు జె. లలిత, ఎండి షెహనాజ్, టి. సుధ, బి. రేణుక**



### మేదరి సంఘం కరీంనగర్ జిల్లా మధిర రవీందర్‌ను సన్మానించిన జాతీయ కళా రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు)

**హుజూరాబాద్ డిసెంబర్ 12 (ప్రజామంటలు):** ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన మేదర సంఘం ఎన్నికలలో గెలుపొందిన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మదిరే రవీందర్ మరియు చింతల శ్రీనివాస్ లను జాతీయ కళా రత్న అవార్డు గ్రహీత, భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు



అంబాల ప్రభాకర్ (ప్రభు) సోమవారం రోజున శాలువా కప్పి గజమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా ఆత్మీయ మిత్రుడు మధిర రవీందర్ మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు కావడం చాలా గర్వంగా ఉందన్నారు... ఇలాంటి మరెన్నో రాష్ట్ర, జాతీయ స్థాయిలో గొప్ప పదవులు పొంది ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు... ఈ కార్యక్రమంలో శంభుక అవార్డు గ్రహీత, ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకుడు సలిగంటి శరత్ చమార్, కవి గోల్కొండ బుచ్చన్న, నేటిధాత్రి క్రైమ్ రిపోర్టర్ హనుమకొండ రమాకాంత్, భారత రాష్ట్ర సమితి యువజన విభాగం హుజురాబాద్ నియోజకవర్గం అంబాల రాజు, గంగారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత త్రాగు నీటి కార్యక్రమం ప్రారంభోత్సవం

**నర్మెట్ట డిసెంబరు 12 (ప్రజామంటలు):** మండలం లోని వెల్దండ గ్రామంలో ఉచిత త్రాగు నీరు పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నర్రా వెంకట రమణ రెడ్డి ఆధ్వర్యం లో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా



సర్పంచ్ మాట్లాడుతూ.... గ్రామ ప్రజల ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా మూడు రూపాయలకు ఒక క్యాన్ మంచి నీటిని అందించామని అయినప్పటికీ కొంత మంది గ్రామస్తులు బోరు నీరు త్రాగుతున్నారని ప్రతి ఒక్కరు శుద్ధి చేసిన మంచి నీటినే త్రాగి వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో మండలంలో ఎక్కడా లేని ఉచిత నీటి గ్రామస్తులందరికి ఉచిత త్రాగు నీరు అందిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఉచితంగా త్రాగు నీటిని అందచేయడం చాలా సంతోషంగా ఉందంటూ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంకెన అగారెడ్డి, ఉప సర్పంచ్ శామంతుల రాజవ్వ, గ్రామ పంచాయతీ కార్యదర్శి దొమ్మట గణేష్, వార్డ్ సభ్యులు బుషి కర్ణాకర్ రెడ్డి, మంద శోభ, దామెర శ్రీనివాస్, కో అప్షన్ సభ్యులు కాసర్ల ఉమాకర్, మార్క భాస్కర్, మేకల సురేష్, సోని, సుదర్శన్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### పార్టీ మారింది కానీ నిరుద్యోగులకు కష్టాలు మారలేదు
## నిరుద్యోగ భృతి ఉసెత్తని సర్కార్
### యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిదురాల సురేష్

**భీమదేవరపల్లి డిసెంబర్ 12 (ప్రజామంటలు):** ఉద్యమ ప్రాంతీయ పార్టీ నేడు భారతీయ రాష్ట్ర సమితి పార్టీగా మారినది కానీ నిరుద్యోగుల కష్టాలు



మాత్రం అలానే ఉన్నాయని హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చిదురాల సురేష్ అన్నారు. గతంలో సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి మరోసారి అధికారంలోకి వస్తే ప్రతి నిరుద్యోగ విద్యార్థికి భృతిగా రూ. 3,116/- లు ఇస్తానని చెప్పిన సీఎం ఇచ్చిన హామీ, హామీగానే ఉందని అన్నారు. నిరుద్యోగుల కష్టాలు ఇంకా మారలేదని వాపోయారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటివరకు ఒక్కొక్క నిరుద్యోగికి భృతి క్రింద రూ. 1,44,768/- రూ.లు అందించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల పట్ల కక్ష సాధింపు చర్యలను నిరసిస్తూ, యువజన కాంగ్రెస్ పోరాటాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు.

### త్రికూటేశ్వర ఆలయంలో
## మొక్కులు చెల్లించుకున్న భక్తుడు

**భీమదేవరపల్లి డిసెంబర్ 12 (ప్రజామంటలు):** మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన ఓ భక్తుడు తన కోరిన కోరికలు నెరవేరడంతో ముత్తారంలోని త్రికూటేశ్వర ఆలయంలో మొక్కులు చెల్లించుకున్నాడు. ఆలయ అర్చకులు చక్రాచారీ సమక్షంలో 51 టెంకాయలు కొట్టి, 51 బిందెల నీళ్లతో ఆ పరమశివునికి అభిషేకం చేశాడు. గ్రామానికి చెందిన మోకిడి ప్రకాష్ మొదటి నుండి శ్రీశ్రీశ్రీ రాజయోగి సిద్ధేశ్వర మహరాజ్ అనుగ్రహ అనుసారం ఆలయ పునర్నిర్మాణంలో పాలుపంచుకుంటూ సేవలు అందించాడు. తాజాగా ప్రకాష్ తన కోరిక నెరవేరడంతో తన మొక్కు చెల్లించుకున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు.



### సాంఘిక సంక్షేమ గురుకల పాఠశాల
# సమస్యలు పరిష్కరించాలి
**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్**

**హుజూరాబాద్ డిసెంబర్ 12 (ప్రజామంటలు):** హుజురాబాద్ నియోజకవర్గం లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఇబ్బందులకు గురవుతున్నారని పాఠశాలలో డ్రైనేజీ లీక్ మురుగు నీరు రోడ్డు పైకి చేయడం తో విద్యార్థులు నాన అవస్థలు పడుతున్న అధికారులు పాఠశాల ప్రిన్సిపాల్ పట్టించుకోకపోవడం వీడ్డురంగా ఉందని ఏఐఎస్ఎఫ్ జిల్లాఅధ్యక్షులు రామారపు వెంకటేష్ అన్నారు. 400 మందికి హాస్టల్ లో 4 మరుగు దొడ్ల మాత్రమే ఉండడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వేంటనే అధికారులు స్పందించి విద్యార్థులందరికీ సారిపడే వేరే హాస్టల్ కి పంపించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థుల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తుందని ఎన్నికలు వస్తే వేల కోట్లు ఖర్చు పెట్టే ప్రభుత్వం కొన్ని హాస్టళ్లు అద్దె భవనంలో నడుపుతు విద్యార్థుల పట్ల వివక్ష చూపిస్తుందని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న సంక్షేమ శాఖ మంత్రులు పట్టించుకోవడంలేదని వేంటనే మంత్రులు హాస్టళ్లను సందర్శించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వేంకటేష్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంత్రులను అడ్డుకుంటాం. మంత్రుల ఇళ్లు ముట్టడిస్తామని హెచ్చరించారు.



### ప్రజావాణి అర్జీలకు
# సత్వర పరిష్కారం చూపాలి
**జిల్లా కలెక్టర్ జి. రవి**

**జగిత్యాల డిసెంబర్ 12 (ప్రజామంటలు):** ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలు, దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ జి.రవి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు మందమకరంద్, బిఎస్ లత తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, ఫిర్యాదులు స్వీకరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తులను పరిశీలించి, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. పెండింగ్ లో ఉన్న అర్జీలపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అన్నారు. రెవెన్యూ, భూ సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కారం చూపాలని ఆదేశించారు. కాగా సోమవారం ప్రజావాణికి మొత్తం 16 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.





# 15న ధమాకా ట్రైలర్ విడుదల

మాస్ చిత్రాలకు కేరాఫ్ అడ్రెస్ రవితేజ. ఆయన నుంచి రాబోతోన్న మరో యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ధమాకా'. త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ సంస్థలు కలిసి నిర్మిస్తున్నాయి. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. డిసెంబర్ 23న సినిమా రిలీజ్ కానుండటంతో ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన మేకర్స్ ఇప్పటికే పాటలను రిలీజ్ చేసి సినిమాపై ఆసక్తిని పెంచారు. ఈ నెల 15న ట్రైలర్ విడుదల చేయనున్నట్టు రవితేజ కొత్త పోస్టర్‌తో ప్రకటించారు. ఇందులో రవితేజ స్పెట్స్ పెట్టుకుని, సూట్ వేసుకుని సీరియస్‌గా చూస్తూ, స్టైలిష్ లుక్‌లో ఇంప్రెస్ చేస్తున్నాడు. ఈ చిత్రంలో క్లాస్ , మాస్ గెటప్‌లో రవితేజ డ్యూయెల్ రోల్‌లో కనిపించనున్నాడు. యాక్షన్‌తో పాటు ఎంటర్‌టైన్‌మెంట్ కూడా గ్యారెంటీ అంటున్నారు మేకర్స్. ప్రసన్న కుమార్ బెజవాడ ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు రాస్తుండగా, కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రఫీ అందిస్తున్నాడు. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ డైరెక్టర్.

# విభిన్న కథాంశంతో వాలెంటైన్స్ నైట్'

చైతన్య రావు, లావణ్య జంటగా సునీల్ కీలక పాత్రలో నటించిన చిత్రం 'వాలెంటైన్స్ నైట్'. అనిల్ గోపిరెడ్డి దర్శకుడు. తృప్తి పాటిల్, సుధీర్ యాళంగి మహీందర్ నిర్మాతలు. ఈ మూవీ ట్రైలర్‌ను యాక్టర్ కమ్ రైటర్ హర్షవర్ధన్ లాంచ్ చేసి.. ట్రైలర్ చూస్తుంటే హాలీవుడ్ సినిమా చూస్తున్న ఫీలింగ్ కలిగిందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో చైతన్య రావు మాట్లాడుతూ 'ఇదొక ఇంటరెస్టింగ్ స్టోరీ. చాలెంజింగ్ క్యారెక్టర్ చేశాను. ఇందులో నటించిన సునీల్‌కి స్పెషల్ థ్యాంక్స్. అందరూ సపోర్ట్ చేస్తారని కోరుతున్నా' అన్నాడు. థియేటర్‌లో చూసి ఎంజాయ్ చేయాల్సిన సినిమా అని చెప్పింది లావణ్య. అనిల్ గోపిరెడ్డి మాట్లాడుతూ 'మన జీవితం మన చేతిలో ఉండదు. ఒక నిర్ణయం తీసుకుంటే అవతలి వారి జీవితం మీద కూడా ప్రభావం పడు తుంది. 14 పాత్రల మధ్య వాలెంటైన్స్ నైట్ ఏం జరిగిందనేది కథ. చాలా ఆసక్తికరమైన స్క్రీన్ ప్లేతో కొత్త కాన్సెప్ట్‌తో మీ ముందుకు వస్తున్నాం' అని చెప్పాడు. నిర్మాత సుధీర్, నటులు ముక్కు అవినాష్, కార్తిక్, లోబో, చరణ్, స్వాతి రాపేటి తదితరులు పాల్గొన్నారు.



# పఠాన్‌తో వస్తోన్న షారూఖ్


షారుఖ్ ఖాన్. 'సంజు ' తర్వాత దాదాపు నాలుగేళ్లు గ్యాప్ తీసుకుని 'పఠాన్'తో ప్రేక్షకులు ముందుకు వస్తున్నాడు షారుఖ్. సిద్దార్థ్ ఆనంద్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం రిపబ్లిక్ డే సందర్భంగా రిలీజ్ కానుంది. ఇప్పటికే మేకర్స్ విడుదల చేసిన ప్రచార చిత్రాలు, టీజర్ సినిమాపై విపరీతమైన అంచనాలు క్రియేట్ చేశాయి. తాజాగా ఈ చిత్రంలోని ఫస్ట్ సింగిల్‌ను చిత్రబృందం రిలీజ్ చేసింది. 'బేషరమ్ రంగ్' అంటూ సాగే రొమాంటిక్ ఫస్ట్ సింగిల్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. షారుఖ్, దీపిక ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీని చూసి చాలా కాలమైంది. అయితే బేషరమ్ సాంగ్‌లో మునుపటి మ్యాజిక్ రిపీట్ చేసినట్లు పాటను చూస్తే తెలుస్తుంది. లేటెస్ట్‌గా రిలీజైన ఈ సాంగ్ ప్రస్తుతం ఇంటర్నెట్‌ను షేక్ చేస్తుంది. దీపిక తన బికినీ అందాలతో యూత్‌కు పిచ్చెక్కిస్తుంది. మరోవైపు షారుఖ్ సిక్స్ ప్యాక్ బాడీతో ఫ్యాన్స్‌ను ఫిదా చేశాడు. ఈ ఏజ్‌లో కూడా అలాంటి బాడీ కోసం షారుఖ్‌చూపించిన డెడికేషన్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ సాంగ్ మొత్తం హాట్‌నెస్‌తోనే నిండి ఉంది. బాలీవుడ్ బెస్ట్ జోడీలలో వీళ్లే బెస్ట్ అని ఈ ఒక్క పాటతో నిరూపించారు. విశాల-శేఖర్ స్వర పరిచిన ఈ పాటను శిల్పారావు, కరాలిసా మాన్‌టీరో ఆలపించారు. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని యష్ రాజ్ ఫిలింస్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా అత్యంత భారీ బ్జడెట్‌తో తెరకెక్కించాడు. ఈ సినిమా యష్‌రాజ్ ఫిలింస్‌లో బ్యానర్‌లో 50వ చిత్రం కావడం విశేషం. షారుఖ్‌కు జోడీగా దీపికా పదుకొనే నటించింది. జాన్ అబ్రహం కీలక పాత్రలో నటించిన ఈ సినిమా హిందీతో పాటు తెలుగు, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది. మరోవైపు బాలీవుడ్ స్టార్ నటుడు షారుక్ ఖాన్ తాజాగా జమ్మూ కశ్మీర్‌లోని వైష్ణో దేవి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా, ఇటీవల షారుక్ సౌదీ అరేబియాలోని మక్కాను సందర్శించారు. అక్కడ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.షారుక్ ఖాతాలో ప్రస్తుతం 'పఠాన్' , 'జవాన్', 'డంకీ' చిత్రాలున్నాయి.

# విశాల్ సినిమా లాఠీపైనే ఆశలు




తమిళ హీరో విశాల్‌కు టాలీవుడ్‌లోనూ మంచి మార్కెట్ ఉంది. ఈయన సినిమాలు ఇక్కడ కూడా మంచి కలెక్షన్లను సాధిస్తుంటాయి. అయితే గత కొంత కాలంగా ఈయన నటించిన సినిమాలు బాక్సాఫీస్ దగ్గర అంతగా ఆకట్టుకోలేకపోతున్నాయి. అభిమన్యుడు తర్వాత ఇప్పటి వరకు ఈయనకు ఒక్క హిట్టు కూడా లేదు. ప్రస్తుతం విశాలు మూడు సినిమాలను సెట్స్‌పైన ఉంచాడు. అందులో ఒకటి రిలీజ్‌కు సిద్ధంగా ఉండగా, రెండు షూటింగ్ దశలో ఉన్నాయి. ఇందులో మరో విశేషం ఏంటంటే డిటెక్టివ్ సినిమాకు స్వయంగా ఆయనే దర్శకత్వం వహిస్తున్నాడు. ఇదిలా ఉంటే తాజాగా ఈయన విజయ్-లోకేష్ సినిమాలో నటించకపోవడానికి కారణం ఏంటో తెలిపాడు. విజయ్-లోకేష్ సినిమాలో విశాల్‌ను ఓ కీలకపాత్ర కోసం సంప్రదించగా, డేట్స్ సెట్ కాకపోవడంతో ఆ సినిమాలో చేయలేకపోతున్నాను అంటూ తెలిపాడు. అంతేకాకుండా త్వరలోనే విజయ్‌తో సినిమా తీస్తానని వెల్లడించాడు. విజయ్‌కు కథ చెప్పి, ఆయన సినిమాకు డైరెక్షన్ చేస్తానని చెప్పాడు. ప్రస్తుతం కోలీవుడ్‌లో ఇది హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం విశాల్ నటించిన లాఠి రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినమాలో ఎస్.జే సూర్య కీలకపాత్ర పోషిస్తున్నాడు. పాన్ ఇండియా లెవల్లో ఈ చిత్రం డిసెంబర్ 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విజయ్ ప్రస్తుతం 'వారసుడు' పోస్ట్ ప్రొడక్షన్ పనులలో బిజీగా ఉన్నాడు. వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా రిలీజ్ కానుంది. ఈ సినిమా తర్వాత లోకేష్ కనగరాజ్‌తో తన 67వ సినిమా చేయనున్నాడు. ప్రీ ప్రొడక్షన్ స్టేజ్‌లో ఉన్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే పట్టాలెక్కనుంది. '


### ఎన్టీఆర్ 30 వ సినిమాపై
# ఉత్కంఠకు తెర
**త్వరలోనే కొరటాల శివతో సినిమా**




యంగ్ టైగర్ ఎన్టీఆర్ 30వ సినిమా ఎప్పుడెప్పుడు ప్రారంభం అవుతుందా అంటూ నందమూరి అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. భారీ ఎత్తున అంచనాలున్న ఈ సినిమాకు కొరటాల శివ దర్శకత్వం వహించబోతున్నాడు. ఆ మధ్య సినిమా క్యాన్సిల్ అయ్యిందా అంటూ ప్రచారం జరిగిన విషయం తెల్సిందే. కానీ ఎప్పటికప్పుడు ఎన్టీఆర్ 30 గురించి కొరటాల శివ అప్డేట్ ఇస్తూ వస్తున్నాడు. కొరటాల శివ స్టోరీ సిట్టింగ్స్ మరియు మ్యూజిక్ సిట్టింగ్స్ కు సంబంధించిన ఫొటోలు విడుదల చేయడం ద్వారా సినిమా లైన్ లోనే ఉందని.. ఎన్టీఆర్ త్వరలోనే షూటింగ్ లో జాయిన్ అవుతాడు అని అంతా ఎదురు చూస్తున్నారు. ఈ సమయంలోనే సినిమా యొక్క నిర్మాణ సంస్థ యువసుధ వారి యొక్క ఆఫీస్ ను ఓపెన్ చేయడం జరిగింది. యువసుధ వారు గత 15 సంవత్సరాలుగా ఎన్నో సూపర్ హిట్ సినిమాలను డిస్ట్రిబ్యూట్ చేశారు. ఇప్పుడు నిర్మాణ రంగంలో ఎన్టీఆర్.. కొరటాల శివ కాంబో సినిమాతో అడుగు పెట్టేందుకు సిద్ధం అయ్యారు. నిర్మాణ సంస్థ కోసం హైదరాబాద్ లో కొత్త ఆఫీస్ ను తెరిచారు. కొత్త ఆఫీస్ ప్రారంభోత్సవంలో పలువురు ఇండస్ట్రీ ప్రముఖులు హాజరు అయ్యారు.సుధాకర్ మిక్కిలినేని కి చెందిన యువ సుధ బ్యానర్ ఆఫీస్ ప్రారంభోత్సవంకు ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు.. దానయ్య... దర్శకుడు కొరటాల శివ ఇంకా పలువురు ప్రముఖులు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ కూడా హాజరు అవ్వాల్సి ఉన్నా కూడా విదేశాల్లో ఉన్న కారణంగా హాజరు కాలేదు అంటూ సమాచారం అందుతోంది.

# జై బాలయ్య సాంగ్‌కు భారీ రెస్పాన్స్

బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం 'వీరసింహారెడ్డి'. గాడ్ ఆఫ్ మాసెస్ అనేది ట్యాగ్‌లైన్. గోపీచంద్ మలినేని



దర్శకత్వంలో రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా తెరకెక్కుతోంది. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.ఇప్పటికే రిలీజ్ చేసిన బాలకృష్ణ ఫస్ట్ లుక్, టైటిల్ టీజర్‌తో పాటు 'జై బాలయ్య' మాస్ ఆంథమ్ సాంగ్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. సెకెండ్ సింగిల్‌ను డిసెంబర్ 15న విడుదల చేయనున్నట్టు ఆదివారం అనౌన్స్ చేశారు. 'సుగుణ సుందరి' అంటూ సాగే సాంగ్‌ను రిలీజ్ చేస్తున్నట్టు చెబుతూ, బాలయ్య, శ్రుతిల కొత్త పోస్టర్‌ను వదిలారు. ఇందులో ఇద్దరూ బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో మెస్మరైజ్ చేస్తున్నారు. వరలక్ష్మీ శరత్‌కుమార్, దునియా విజయ్ ఇందులో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, - వై రవిశంకర్ నిర్మిస్తున్నారు. షూటింగ్ పూర్తిచేసుకుని, పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న సినిమా విడుదల కానుంది.



# అభిమానుకులకు చిరు శుభవార్త
**తల్లిదండ్రులు కాబోతున్న చరణ్,ఉపాసన జంట**

చరణ్ అభిమానులకు ఇది చాలా కాలంగా వినాలనుకుంటున్న మెగా శుభవార్త. మెగాస్టార్ చిరంజీవి స్వయంగా ఈ శుభవార్తను చెప్పారు. 'చిరుత'నయుడు రామ్ చరణ్ తండ్రి కాబోతున్నారు. చరణ్- ఉపాసన తమ మొదటి బిడ్డకు జన్మనివ్వబోతున్నారు. ఆ మేరకు మెగాస్టార్ చిరంజీవి స్వయంగా ఒక ట్వీట్ లో శుభవార్తను అందించారు. మెగా ఇంట ఇప్పుడు సంబరాలు మిన్నంటాయి. చిరంజీవి-సురేఖ ఆనందడోలికల్లో మునిగితేలుతున్నారు. ఇప్పటికే ఇతర కుటుంబ సభ్యుల నుంచి దీనిపై ధృవీకరణ వచ్చింది. త్వరలో మమ్మీ డాడీ కాబోతున్న ఉపాసన-చరణ్ లకు అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న మెగాభిమానులు సామాజిక మాధ్యమాల్లో తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. రామ్ చరణ్ - ఉపాసన కామినేని 14 జూన్ 2012 న హైదరాబాద్ లో ఘనమైన వివాహ వేడుకలో ఒకటయ్యారు. ఉపాసన అపోలో హాస్పిటల్స్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మనవరాలు. మెగా నటవారసుడిగా రామ్ చరణ్ స్టార్ డమ్ ని అందుకునేందుకు కెరీర్ ఆరంభం ఎంతో శ్రమించారు.
ఓవైపు కెరీర్ కోసం మెగాస్టార్ లెగసీని ముందుకు నడిపించడం కోసం చరణ్ అహోరాత్రులు శ్రమిస్తుండగానే తన స్నేహితురాలితో ప్రేమవివాహం జరిగింది. అయితే తమ తొలి సంతానం గురించి వెల్లడించేందుకు కొంత సమయం పట్టింది. ఎట్టకేలకు తమ ఇంటికి కొత్త వెలుగులు రాబోతున్నాయని మెగాస్టార్ ప్రకటించగానే అభిమానుల్లో సంబరాలు మిన్నంటాయి. దశాబ్దం తర్వాత మెగాస్టార్ చిరంజీవి ఇంట్లో ఆనందం వెల్లివిరియబోతోందని రామ్ చరణ్- ఉపాసన జంట ఎంతో ఎగ్జయిటింగ్ గా ఉన్నారని తెలుస్తోంది.

### వాల్తేరు వీరయ్యలో
# రవితేజ లుక్స్ విడుదల




మాస్ మహరాజ ఓ వైపు హీరోగా చేస్తూనే మరోవైపు 'వాల్తేరు వీరయ్య'లో ముఖ్య పాత్ర పోషిస్తున్నాడు. చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇటీవలే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా రిలీజ్ కానుంది. ఇప్పటికే సినిమా నుండి రిలీజైన పోస్టర్‌లు, గ్లింప్స్ ప్రేక్షకుల్లో విపరీతమైన అంచనాలు క్రియేట్ చేశాయి. కాగా తాజాగా రవితేజను పరిచయం చేస్తూ మేకర్స్ టీజర్‌ను రిలీజ్ చేశారు. లేటెస్ట్‌గా రిలీజైన టీజర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. 'ఫస్ట్ టైమ్ ఒక మేక పిల్లను ఎత్తుకుని పులి వస్తా ఉన్నాది' అంటూ పవర్ ఫుల్ డైలాగ్‌తో మాస్‌రాజా ఎంట్రీ గూస్‌బంప్స్ తెప్పిస్తుంది. టీజర్ మొత్తం యాక్షన్‌తో రవితేజ్ ఈజ్ బ్యాక్ టు ది యాక్షన్ అన్నట్లు సాగింది. చివర్లో 'ఏంరా వారి ఇంత పిస పిస చేస్తున్నవ్.. నీకింకా సమజ్ కాలే, నేను ఎవ్వని అయ్యకు విననని' అంటూ రవితేజ ఎనర్జిటిక్ డైలాగ్ టీజర్‌కే హైలైట్‌గా నిలిచింది. టీజర్‌లో రవితేజ ఎనర్జీ వేరే లెవల్లో ఉంది. 'క్రాక్' తర్వాత ఆ రేంజ్ పవర్ ఫుల్ క్యారెక్టర్ ఈ సినిమాలో ఉండనున్నట్లు టీజర్ చూస్తే తెలుస్తుంది. ఈ చిత్రంలో రవితేజ ఏసీపి విక్రమ్ సాగర్ పాత్రలో కనిపించనున్నాడు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com